TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 80 | మంగళవారం, ఏప్రిల్ 14, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికీ సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

# మహిళా రిజర్వేషన్ల

## పేరుతో లోక్‌సభ సీట్లు పెంచాలని చూస్తున్నారు

**హైదరాబాద్ :** దేశం కొత్త చరిత్రను లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయాల్లో ఒకటిగా నిలిచే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసేందుకు భారత్ సిద్ధమవుతోందని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఈ నిర్ణయం పూర్తిగా మహిళల సాధికారతకు అంకితమైందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.ప్రధాని మోదీకి సీఎం ట్వీట్‌రెండు వేర్వేరు అంశాలు : లోక్ సభ సీట్ల పెంపులో దక్షిణాధి రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ వృద్ధిలో ఆర్థిక తోడ్పాటు అందిస్తున్న అంశాల ఆధారంగా సీట్ల పెంపు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మేరకు ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ప్రస్తుతం కేంద్రం, మహిళా రిజర్వేషన్లతో పాటు సీట్ల పెంపు చేపడుతోందని, ఈ రెండు వేర్వేరు అంశాలని రేవంత్ రెడ్డి అన్నారు.భవిష్యత్తులో దేశాన్ని బలహీనం చేస్తుంది : మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరూ మద్దతిస్తారని కానీ లోక్ సభ సీట్ల పెంపు విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయని రేవంత్ అన్నారు. అసెంబ్లీ సీట్లలో మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలుపరిస్తే



దేశం మొత్తం ఆమోదిస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లను అడ్డుపెట్టుకొని లోక్ సభ సీట్లను పెంపును జనాభా ప్రాతిపదికన చేపట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ విధానం భవిష్యత్తులో దేశాన్ని బలహీనం చేస్తుందని అన్నారు. జాతీయ ప్రయోజనాలే ఏ పార్టీకైనా ముఖ్యంగా ఉండాలని తెలిపారు.సీట్లు పెంచాలని బీజేపీ ప్రయత్నం చేస్తోంది : దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్థిక వృద్ధి ఆధారంగా సీట్ల పెంపు ప్రక్రియ చేపట్టాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందని, దీన్ని బలవంతంగా అందరిపై రుద్దకుండా ఆర్థిక వృద్ధి ఆధారంగా అనే అంశాన్ని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పరిశీలించాలని కోరారు.డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డికి అవగాహన లేదు : డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డికి అవగాహన లేదని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని, తాము దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుందని పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియకు రెండు సంవత్సరాల సమయం పడుతుందని అన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌ను కోరుతున్నానని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్ రెడ్డికే వదిలేస్తున్నానని వెల్లడించారు.

### భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా

# తీర్చిదిద్దడమే లక్ష్యం



హైదరాబాద్, ఏప్రిల్ 13: ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్ ఽ స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియో పాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు.ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్స్‌ల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.

## టెట్ నోటిఫికేషన్ విడుదల

Telangana State Teacher Eligibility Test

TG - TET

**హైదరాబాద్,** ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది.టీజీ టెట్ పరీక్షల హాల్ టికెట్లను జూన్ మొదటి వారంలో హాల్ టికెట్లు విడుదల చేస్తారు. జూన్ 15వ తేదీ నుంచి జూన్ 30 వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ () విధానంలో నిర్వహించనున్నారు. ప్రతి రోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు.ఒక ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1000 పరీక్షా ఫీజు స్వీకరించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రాయితీ కల్పించనున్నారు. ఇక జూలైలో ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.

# 21వ శతాబ్దం మహిళలదే

## కొత్త చరిత్రను లిఖించనున్నాం



**న్యూఢిల్లీ:** మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సమర్పిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు.పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు. 21వ శతాబ్దం మహిళలదేనని, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవుతుందని పేర్కొన్నారు.ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 20029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చిత ంగా మహిళా రిజర్వేషన్లతో నిర్వహి ంచుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపుని చ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలని, చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలని ఆ లేఖలో కోరారు.

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

## - 48 గంటల్లోకి ఆ పోస్టులు తొలగించాలని డిమాండ్



**హైదరాబాద్ :** అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలుపై ఆరోపణలు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్?కు తెలంగాణ మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపారు. నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా బీఆర్ఎస సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని సీతక్కతెలిపారు.టెండర్ వాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44 కోట్లు ఉంటే అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని.. తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి కేసీఆర్ బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో పోస్టులు తొలగించి కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందేనని ఆమె పేర్కొన్నారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని లీగల్ నోటీసులో సీతక్క వెల్లడించారు.అసలేంటీ వివాదం : చిన్నారులకు విద్యతో పాటు, పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం రూ.44 కోట్లు వెచ్చించి సెల్‌ఫోన్లను అందించింది. గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించటంలో అంగన్‌వాడీ కేంద్రాలు ముఖ్యపాత్ర పాత్ర పోషిస్తున్నాయి. పిల్లల హాజరు, పౌష్టికాహారం అందించే వివరాలను సెల్‌ఫోన్లలో టీచర్లు ఎంటర్ చేస్తున్నారు. పోషణ్, ఎన్ఎస్‌టీఎస్ అనే యాప్‌ల ద్వారా గర్భిణుల, బాలింతల ఫేస్ రికగ్నిషన్ కోసం ఫొటో తీయాల్సి ఉంటుంది. అదేవిధంగా యుక్త వయసు పిల్లలకు పోషకాలను అందించాలనే ఉద్దేశంతో పల్లీ పట్టి అందిస్తున్నారు. ఈ వివరాలను కూడా అంగన్‌వాడీ టీచర్లు యాప్‌లో ఎంటర్ చేయాల్సి ఉంటుంది.అంగన్‌వాడీ టీచర్లకు గతంలో సెల్‌ఫోన్లు అందించగా వాటికి 5జీ స్థాయి నెట్‌వర్క్ సామర్థ్యం లేదు. దీంతో సిగ్నల్ సరిగా ఉండని ప్రాంతాల్లో టీచర్లు వాటిని ఉపయోగించటంలో ఇబ్బం దులు ఎదురయ్యాయి. పోషణ్ యాప్‌ను వినియోగించటం సెల్‌ఫోన్లతో సాధ్యపడేది కాదు. భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉండటంతో సెల్‌ఫోన్లకు సిగ్నల్ సరిగా ఉండదు. ఆ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు పనిచేయక పోవటంతో టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో అందించిన స్మార్ట్‌ఫోన్లకు అనేక సమస్యలు ఉత్పన్నం అవటంతో వినియోగించలేదు. ఈ సమస్య కారణంగా ప్రభుత్వం అధునాతన ఫీచర్లు ఉన్న నూతన సెల్‌ఫోన్లను అందించింది. అంగన్‌వాడీ టీచర్లకు నూతన సెల్‌ఫోన్లు అందించే ప్రక్రియ మొదలైంది. సెల్‌ఫోన్ల ద్వారానే అంగన్‌వాడీ టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండటంతో వాటి అవసరం ఎంతో ఉంది. అయితే సెల్?ఫోన్ల కొనుగోలు విషయంలో 30 కోట్ల అవినీతి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తూ ప్రభుత్వంపై పలు విమర్శలు గుప్పించారు.

### సమ్మెపై ఆలోచించండి..

# తొందరపడొద్దు



**హైదరాబాద్, ఏప్రిల్ 13:** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. సాయంత్రం 4 గంటలకు లేబర్ కమిషనర్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీగా ఆర్టీసీ కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. చర్చల అనంతరం సమ్మె తేదీ ప్రకటించే అవకాశం ఉంది . ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే ఈనెల 20 నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ కార్మికులు యోచిస్తున్నట్లు సమాచారం. మార్చి 13న యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

### 50 శాతం సీట్ల పెంపుతో దక్షిణాదికి

# నష్టమేంటి



**హైదరాబాద్:** లోక్‌సభ సీట్లను రాష్ట్రాల వారీగా 50 శాతం పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు నష్టమేమిటని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజల్లో లేనిపోని భయాలను సృష్టిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై నిజాలను చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడకూడదని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం అవసరమని అన్నారు. విభజన అనే అంశం కాంగ్రెస్ పార్టీ స్వభావంలోనే ఉందని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మనుషులతో కాకుండా డబ్బుతోనే సంబంధాలు ఉంటాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి, మీరు కూడా మాజీ సీఎం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారా? అని ప్రశ్నించారు. కేసీఆర్, రేవంత్ మధ్య తేడా ఇప్పుడు ప్రజలకు స్పష్టంగా అర్థమైందని వ్యాఖ్యానించారు.

# రియల్ టైమ్ గవర్నెన్స్‌పై

# సీఎం చంద్రబాబు సమీక్ష




**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సమావేశం జరిగింది. వెలగపూడి సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డేటా డ్రివెన్ డిసి షన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి చర్చ జరిగింది. పాలనలో డేటా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ముఖ్య శాఖల కార్యదర్శులతో పాటు ఫైనాన్స్, ప్లానింగ్, వెల్ఫేర్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డేటా లేక్ నిర్మాణం, టెక్నాలజీ వినియోగం, డేటా అనలిటిక్స్ ద్వారా నిర్ణయాలు తీసుకునే విధానాలపై చర్చించారు. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ూ సంస్థల ప్రతినిధులతో పాటు డిజిటల్ కార్పొరేషన్, ట్రికోర్, వాసర్ ల్యాబ్స్ ప్రతినిధులు కూడా సమావేశంలో హాజరయ్యారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్, గ్రామ-వార్డు సచివాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు. డేటా అనలిటిక్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే సంబంధిత అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ఇంటర్ ఫలితాలలో ఎస్ ఆర్ వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం








**నర్సంపేట ఏప్రిల్ 13 (నమస్తే భారత్ ) :** తెలంగాణ ఇంటర్మీడియట్ వొకేషనల్ పరీక్షా ఫలితాలలో నర్సంపేటలోని ఎస్ ఆర్ వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో మార్కులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూఎంపీహెచ్ డబ్ల్యు( ఎఫ్ ) 1వ సంవత్సరంలో కందుల రచన 491 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ పొందినట్లు తెలిపారు. అలాగే బానోత్ స్వప్న 469 మార్కులు, భూక్య అస్మిత 451 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. ఎంపీహెచ్ డబ్ల్యు( ఎఫ్ )
2వ సంవత్సరంలో గిరికత్తుల వర్షిణి 947 మార్కులు, కన్నెబోయిన వనశ్రీ 925 మార్కులు, గుగులోత్ హిందు 925 మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు నమోదుచేశారన్నారు. ఎంఎల్ టీ2వ సంవత్సరంలో గోనెల బ్రాహ్మిణి 969 మార్కులు సాధించి ప్రత్యేక ప్రతిభ కనబరిచగా, ఎంఎల్ టీ 1వ సంవత్సరంలో అల్లాపురం శారన్య 435 మార్కులు సాధించారు. ఎలక్ట్రీషన్ టెక్నిషియన్ 1వ సంవత్సరంలో తేజవత్ మహేష్ 446 మార్కులు సాధించగా, 2వ సంవత్సరంలో లింగాల విష్ణవి 948 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఫిజీయోథెరఫి 2వ సంవత్సరంలో భూక్య సిద్దు 847 మార్కులు, 1వ సంవత్సరంలో బొడ తరుణ్ 411 మార్కులు సాధించారు. ఈ విజయాలను పురస్కరించుకుని కళాశాల కరస్పాండెంట్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఈ అద్భుత ఫలితాలు కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష, ఉపాధ్యాయులు అజ్మీరా సూరయ్య, సంతోష్, లైన్ ప్రవీణ్, హరిభూషణ్, వెంకన్న, రమేష్ నాయక్, నగేశ్, దేవ్ సింగ్, సందీప్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత :



**నమస్తే భారత్ / ఉట్కూర్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తేదీ ఈరోజు నుండి 18/04/2026 వరకు రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రోగ్రాం ఉంటుంది. కావున దీనిలో భాగంగా తేదీ 13-4-2026 నాడు ఉట్కూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేసి రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన విషయాల గురించి చర్చించే సమావేశం భాగంగా కొత్తపల్లి గ్రామ గౌరవ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆర్.నర్సిములు గారి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ వాలంటీర్లను ఏర్పాటు చేసి వాళ్ల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడానికి గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. రోడ్డు మీద వెళ్ళేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించి, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్లు మాట్లాడరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, వాహనాలను వేగవంతం నడపరాలని, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ పోలీస్ అధికారి దేవేందర్, గ్రామ సర్పంచ్ ఆర్. నర్సిములు , ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ కార్మికుల సమ్మె 6వ రోజు కొనసాగింపు




**నర్సంపేట, ఏప్రిల్ 13 (నమస్తే భారత్ ) :**
నర్సంపేట పట్టణంలో విద్యుత్ కార్మికుల సమ్మె సోమవారం 6వ రోజుకు చేరుకుంది. టీవీ ఏఈ జేఏసీ నర్సంపేట డివిజన్ చైర్మన్, కన్వీనర్ దేవేందర్, సాంబయ్య, మొగిలిల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. తమ హక్కుల సాధన కోసం కార్మికులు ఆందోళన కొనసాగిస్తూ నినాదాలు చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎండీ సలీం పాషా హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ శాఖలో అన్‌మ్యాన్ ఆర్టిజన్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, శంకర్, మోహన్, అర్జీ, సదానంద్, జితేందర్, కొలిపాక రాజు, రఫీ, మణిదీపక్, తదితరులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట ఏప్రిల్ 13 ( నమస్తే భారత్) :**
నర్సంపేట పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ముందు కొనసాగుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి, విద్యుత్ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్స్, అన్‌మ్యాన్డ్ కార్మికులు, పీస్ రేట్, స్పాట్ బిల్, హమాలి కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 6 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి సమ్మె నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల మందికి పైగా వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు సమ్మెలో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో విద్యుత్ కార్మికుల పాత్ర కీలకమని గుర్తుచేశారు. వారి న్యాయమైన డిమాండ్లకు తాను ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటానని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో విద్యుత్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తీసుకొచ్చిన నిర్ణయాన్ని కోర్టులో అడ్డుకున్నారని, అనంతరం కోర్టు కూడా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైందని పేర్కొన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు పాదయాత్ర సమయంలో విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సుమారు 25 వేల మంది విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఈ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు , జిల్లా నాయకులు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, పట్టణ నాయకులు, విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు ఆధ్వర్యంలో

**6 మరియు 24 వ వార్డులలో ఎన్ సి డి హెల్త్ క్యాంపులు**
**మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కౌన్సిలర్లు విశాల, డి.రాజు నాయక్**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 13:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు మరియు 24 వార్డ్ టీచర్స్ కాలనీ, మల్లికార్జున కాలనీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు ఆధ్వర్యంలో ఎమ్ .ఎల్ .హెచ్ .పి. వైద్యాధికారి డాక్టర్ సాదిక్ అహ్మద్, డాక్టర్ ప్రవీణ 6వ వార్డు డ 24 వ వార్డు ప్రజలకు ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో అగ్గనూరు బసవేశ్వర మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపును 6వ వార్డు మరియు 24 వ వార్డు ప్రజలందరూ కూడా ఈ క్యాంపు లని సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ అందరికీ బీపీ పరీక్షలు, షుగర్ పరీక్షలు ఫ్రీగా చేసి, వచ్చిన వారందరికీ కావాల్సిన యొక్క మందులు ఫ్రీగా అందిస్తారని తెలియజేశారు. ఎడ్యుకేటర్ జె శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము నడిపిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రాం లో భాగంగా. ఈరోజు 6వ వార్డు మరియు 24 వ వార్డు ల లో మెడికల్ క్యాంప్ లను నిర్వహించడం జరిగింది. ఇందులో అందరూ బీపీ పరీక్షలు , షుగర్ పరీక్షలు చేసుకుని మందులు తీసుకోగలరని చెప్పారు. అలాగే తెలంగాణ ప్రభుత్వము హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరం నుండి 15 సంవత్సరంల బాలికలకు, గర్భసంచి ముఖ ద్వారా క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ , బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా హెచ్. పి . వి. వ్యాక్సినేషన్ ఇస్తుందని, ఇట్టి సమాచారాన్ని మీ ఇంటి చుట్టుపక్కల వాళ్ల కి, మీ కాలనీవాసులకు తెలియజేసి, 14 నుండి 15 సంవత్సరంలో ఉన్న బాలికలందరిని కూడా ప్రభుత్వాసుపత్రికి పంపాలని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం 6వ వార్డు లో 76 మందికి, 24 వ వార్డు లో 62 మందికి మెడికల్ చెకప్ లు చేసి అందరికీ మందులు ఇచ్చామని అని జె. శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సాదిక్ అహ్మద్, డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎజుకేటర్ జె శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, 6వ వార్డు కౌన్సిలర్ డి. రాజు, కౌన్సిలర్ పెంటయ్య, మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్, 24 వ వార్డు అగ్గనూర్ విశాల, ఏ.ఎన్.ఎమ్ లు భారతి, సుకేలి మరియు కాలనీవాసులు ఎమ్ .జనార్ధన్, కాలనీ అధ్యక్షుడు అర్జున్ కుమార్, సెక్రటరీ శ్రీనివాసులు, రవికుమార్, నందిగామ సురేష్ , అమర్నాథ్ రెడ్డి, రామిరెడ్డి , నరసింహులు, బాలస్వామి , ఉమాపతి, రామారావు , సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, శ్రీకాంత్, డి కృష్ణయ్య , 25వ వార్డు పెంటయ్య, అగునూరు నందు, అగునూరు రవితేజ (కిట్టు), జైహింద్ రెడ్డి, బబ్లు, వెంకట సాయి, శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఎన్.ఎమ్ లు భారతి, సుకేలి మరియు ఆశలు మొదలగువారు పాల్గొన్నారు.

# నూతన వధువులను ఆశీర్వదించిన

**- డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహన్ పురం మాజీ సర్పంచ్ బానోతు నాగయ్య కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్ మున్సిపాలిటీ చైర్మన్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన అవిలమల్లు మండల నాయకులు మచ్చ వెంకట్రాం నరసయ్య నల్లు శ్రీకాంత్ రెడ్డి గ్రామ సర్పంచ్ వెంకటమ్మ వెంకన్న కొన్ని సోమయ్య మచ్చ నాగయ్య కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ (క్షయ) వ్యాధి నిర్ధారణ కోసం ప్రత్యేక కార్యక్రమం

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి**



**నమస్తే భారత్ :-మరిపెడ,**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం టీబీ (క్షయ) వ్యాధి నిర్ధారణ కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, సుమారు 40 స్ఫూటం (కఫం) నమూనాలను సేకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, సేకరించిన ఈ నమూనాలను తదుపరి పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రానికి పంపడం జరిగిందని తెలిపారు. పరీక్షల్లో టీబీ ఉన్నట్లు నిర్ధారణ అయిన రోగులకు ప్రభుత్వం తరపున 6 నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడమే కాకుండా, పోషకాహారం కోసం ఆర్థిక సహాయం కూడా అందుతుందని ఆయన పేర్కొన్నారు. రెండు వారాలకు పైగా దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఆచార్యులు, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం -- తక్షణ చర్యలకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు






**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో (మూర్తి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రజల నుండి అందిన వినతిపత్రాలు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో మధు, గృహనిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్ తో కలసి స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన వాటిని నిర్ణీత గడువులో పూర్తిచేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసీల్దారులు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులతో మండలాల వారీగా అందిన సమస్యలను నేరుగా చర్చించి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని, అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి వినతిపత్రాన్ని సమగ్రంగా పరిశీలించి సమస్యల మూలాలను గుర్తించి దీర్ఘకాలిక పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ ఫిర్యాదులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కారం వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు.అనంతరం వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని, ప్రధాన కూడళ్లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు:లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కొత్త తాండ గ్రామపంచాయతీకి చెందిన గ్రామ ప్రజలు తమ గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో 4.5 కిలోమీటర్లు ప్రయాణించి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తోందని తెలిపారు. గ్రామం మారుమూల ప్రాంతంలో ఉండడం వల్ల వాహన సౌకర్యం లేక వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామంలో రేషన్ డీలర్ షాపు ఏర్పాటు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవోకు ఎండార్స్ చేశారు. పాల్వంచ గాంధీనగర్‌కు చెందిన మంగళగిరి నాగమ్మ తనకు సర్వే నం. 817/36లో భూమి ఉన్నప్పటికీ భూభారతి ఆన్లైన్‌లో నిషేధిత భూమిగా చూపిస్తున్నారని, దాన్ని తొలగించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ధరణి ఆపరేటర్‌కు ఎండార్స్ చేశారు. భద్రాచలం రాజుపేటకు చెందిన శివకుమార్ పదో తరగతి ఉత్తీర్ణుడై 80 శాతం దివ్యాంగుడిగా ఉండి కుటుంబ పోషణ కష్టంగా మారిందని, దివ్యాంగుల కోటాలో మోటార్ బైక్ మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు ఎల్బీఎస్ నగర్‌కు చెందిన తాటి లాలయ్య తాను దివ్యాంగుడిగా 2022లో 70% అంగవైకల్యంతో సదరం సర్టిఫికేట్ పొందినప్పటికీ ఇప్పటివరకు వికలాంగుల పెన్షన్ మంజూరు కాలేదని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం డీఆర్‌డీఓకు ఎండార్స్ చేశారు. చర్ల మండలం ఆనంద కాలనీకి చెందిన ప్రజలు తమ గ్రామంలో కొంతమంది అర్హత లేని వ్యక్తులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఎస్టీ కుల ధ్రువీకరణ పొందుతున్నారని, దీనివల్ల నిజమైన గిరిజనులకు సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగ అవకాశాల్లో నష్టం జరుగుతోందని, ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి డీ-సెక్షన్ ఓఎస్‌డీకి ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మకుల జాతర ప్రాంగణాన్ని స్వయంగా పరిశీలించిన

**మరిపెడ సీఐ పవన్**

**మరిపెడ ఎస్ఐ వీరభద్రం**





**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి మాకుల జాతర సందర్భంగా భారీగా తరలివస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.మరిపెడ ఎస్ఐ వీరభద్రం, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ పవన్ జాతర ప్రాంగణాన్ని స్వయంగా పరిశీలించి భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, రద్దీ నియంత్రణ చర్యలను సమీక్షించారు.జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పోలీస్ సూచనలు పాటిస్తూ సహకరించాలని అధికారులు కోరారు

## ఆధారాలు లేకుండా మంత్రి సీతక్కపై విమర్శలు చేయడం విలువలు లేని రాజకీయం రచన రావు



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
తెలంగాణ రాష్ట్రం మనకు విలువలు వారసత్వంగా ఇచ్చిన సమాజం సంస్కారం మన కుటుంబం వారసత్వ ఆస్తి అలాటి సమాజంలో మహిళను గౌరవించే పద్ధతి మనకు అనవాయితీ రాజకీయాల కోసం ఆధారాలు లేకుండా మహిళలను విమర్శన చేయడం సరియెంది కాదు మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం ప్రతి అంశం ప్రజలు గమనిస్తున్నారు రాజకీయ నాయకులు సమన్వయంతో ఆలోచనతో విచక్షణ కోల్పోకూడదు అని ప్రజలు కోరుకుంటున్నారు ఆధారాలు లేకుండా విమర్శనల చేయడం ప్రజలు గమనిస్తున్నారు బి ఆర్ స్ నాయకులు అబివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ వేదికగా కీర్తించిన విషయం మరిచారా? పది ఏళ్ళు పాలన చేసి తెలంగాణ రాష్ట్రంలో రాజ్యంగా సంస్థలను కులదోశారు ప్రజల హక్కులను నీరుగరచారు మీ పాలనలో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌కీ పట్టం కట్టేరు ఇపుడు ఇపుడే రాష్ట్రంలో అబివృద్ధి జరుగుతుంది తెలంగాణ అన్ని వర్గాల ప్రజల సమస్యలు తన కుటుంబ సమస్యలుగా భావించి మంత్రి సీతక్క ఒకటి ఒకటిగా పరిష్కారం చేస్తున్నారు బి ఆర్ స్ నాయకులు ప్రజల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే ప్రజా పాలనకు సహకరించాలి తప్ప ఇలాశీటివి రాజకీయాలను ప్రజలు క్షేమిమంచరు అన్నారు ప్రజా పాలనలో ప్రతి అంశం నివేదికలు అసెంబ్లీలో చర్చ చేసి ప్రజల ఆమోదం మేరకు ప్రజలలో అమలు చేయడం జరుగుతుంది ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రజా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం చెయ్యదు అని గుర్తుచేస్తున్నాం మంత్రి సీతక్క పై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే మహిళా లోకం ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పాల్సి ఉంటుంది అన్నారు
విలువలతో కూడిన రాజకీయం చేయాలి అని గుర్తుచేస్తున్నాం విమర్శన ఆత్మపరిశీలన రాజకీయంలో సాధారణం అన్నారు కాని రాజకీయాల కోసం మహిళల నాయకురాలు మంత్రి సీతక్క ను ఆధారాలు లేకుండా విమర్శన చేయడం నీచరాజకీయం అని గుర్తుచేస్తున్నాం అన్నారు ప్రజల అభివృద్ధి కోసం స్వపక్ష విపక్షాలు కలసి పని చేయాలి అని కోరుతున్నాము అందరి సమస్యలు ఓపిక గా విని పరిష్కారం చేయడం సీతక్క నైజం మీకు ప్రజా పాలనపై ఎలాంటి సమాచారం కావాలి అంటే తెలంగాణ ప్రభుత్వ వివిధ శాఖల వెబ్సైట్ లో పొందుపరిచి ఉంది చూసుకోవాలి అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజల నిర్ణయం ఉమ్మడి లక్ష్యంగా పని చేస్తుంది అన్నారు. బి ర్ స్ నాయకులు బేషరతుగా మంత్రి సీతక్కకీ క్షమాపణ చెప్పాలని అని డిమాండ్ చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ మైపతి రచన రావు

## మరిపెడ సీఐగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్




**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా ఎల్. పవన్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వరంగల్ టాస్క్ ఫోర్స్ సీఐగా పనిచేసిన ఆయన, సాధారణ బదిలీపై మరిపెడకు వచ్చారు. ఇక్కడ పని చేసిన రాజకుమార్ గౌడ్ వరంగల్ ఐజీ కార్యాల యానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రధాన్యతనిస్తానని, ప్రజలకు సత్వర న్యాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన చెన్నం స్ఫూర్తి -- మోడల్ జూనియర్ కళాశాలలో ఘన సన్మానం చల్వాయి

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
గోవిందరావు పేట మండలం, చాల్వాయి గ్రామంలోని మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో (941) మార్క్స్ తో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని చెన్నం స్ఫూర్తి విశేష విజయాన్ని సాధించి కళాశాలకే కాకుండా తన స్వగ్రామమైన వాజేడు గ్రామానికి గర్వకారణంగా నిలిచింది
సాధారణ కుటుంబానికి చెందిన స్ఫూర్తి తండ్రి ఆదినారాయణ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుండగా తల్లి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లోనూ కష్టపడి చదువుతూ తన లక్ష్యాన్ని సాధించిన స్ఫూర్తి పట్టుదల మరియు కృషి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తోంది.
ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో మొదటి సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో (941) ఉత్తమ ఫలితాలు సాధించి మోడల్ జూనియర్ కళాశాల ప్రతిష్టను పెంచిన స్ఫూర్తిని కళాశాల అధ్యాపకులు సిబ్బంది ఘనంగా అభినందించారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆమెకు పూలదండలు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువతో సన్మానించారు
కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడుతూ, స్ఫూర్తి సాధించిన విజయం కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా పేద కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు ఒక ప్రేరణగా నిలుస్తుందని అన్నారు కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితులైనా విజయాన్ని సాధించవచ్చని ఆమె నిరూపించిందని పేర్కొన్నారు
స్ఫూర్తి భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని తెలిపింది ఆమెకు కళాశాల అధ్యాపకులు సిబ్బంది మరియు గ్రామస్థులు అభినందనలు తెలియజేసి మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు




ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ వీరాస్వామి రమేష్,రమ్య, షబానా సుల్తాన్,సిబ్బంది మరియు ఇతరులు పాల్గొని స్ఫూర్తిని అభినందించారు.

## మహబూబాబాద్ ఎస్పీ ఆదేశానుసారం

**-రోడ్డు ప్రమాదాల అవగాహన కార్యక్రమం**



**నమస్తే భారత్:-మరిపెడ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి "అరైవ్ అలైవ్" అనే కార్యక్రమాన్ని మహబూబాబాద్ ఎస్పీ ఆదేశానుసారం వాల్యతండా గ్రామపంచాయతీలో రోడ్డు ప్రమాదాల అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగ నాయక్ మాట్లాడుతూ "పోలీసుల కోసం హెల్మెట్లు పెట్టుకోకూడదు మనకోసం, మన కుటుంబం కోసం "హెల్మెట్ పెట్టుకోవాలని చెప్పడం జరిగింది. మైనర్ పిల్లలకు మోటార్ సైకిల్ ఇవ్వొద్దని, ఎంతోమంది మైనర్ పిల్లలు రోడ్డు ప్రమాదాల వల్ల వారి తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని.మిగిల్చిపోతున్నారని చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పోలీసు యంత్రాంగానికి సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనుషులు, ప్రజా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి అన్న సేవా మండపానికి లంకిశెట్టి దంపతుల భారీ విరాళం

**నిర్మాణ నిధికి రూ. లక్ష నగదు అందజేత**
**వేద మంత్రాల సాక్షిగా అన్నదాన సత్రం నిర్మాణానికి శంకుస్థాపన**



**మచిలీపట్నం,**
నగరంలోని చెమ్మనిగిరిపేట శివాలయంలో కొలువై ఉన్న బంగారు అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి అన్న సేవా మండపానికి ప్రముఖ న్యాయవాది, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, 15వ డివిజన్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. ఆదివారం జరిగిన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా వారు రూ. లక్ష నగదును సేవా ట్రస్టుకు విరాళంగా అందజేశారు.ఆదివారం ఉదయం శివాలయం వెనుక వైపున ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో, పూర్వ అర్చకులు మురళి స్వామి నేతృత్వంలో వేదమంత్రాల మధ్య అత్యంత వైభవంగా శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి అన్న సేవా ట్రస్ట్ సభ్యులు దేసు సత్య వెంకట రాంబాబు, దేసు సత్య వెంకటరమణమూర్తి, కొత్తగుండు శివప్రసాద్, నగరపు మల్లేశ్వరరావు, జొన్నలగడ్డ సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.అన్నదానమే పరమావధివచ్చే ఏడాది అయ్యప్ప దీక్షల సమయంలో దాదాపు లక్ష మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలనే సంకల్పంతో ఈ అన్న సేవా మండపాన్ని నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ బృహత్ కార్యానికి లంకిశెట్టి బాలాజీ దంపతులు అందించిన చేయూత పట్ల ట్రస్ట్ సభ్యులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి అంజిబాబుతో పాటు పలువురు పుర ప్రముఖులు, అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోడు భూముల్లో ఫారెస్ట్ దాడులు ఆపాలి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి నాగయ్య డిమాండ్**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
సిపిఎం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం ఏటూర్ నాగారం మండల కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ నాగయ్య హాజరై మాట్లాడుతూ గత వారం రోజులుగా ఫారెస్ట్ అధికారులు వలస ఆదివాసి గుడాలపై పడి దౌర్జన్యంగా సాగు భూముల్లో కందకాలు తవ్వుతున్నారని ఇదేమి పద్ధతి అని నిలదీస్తే మిమ్మల్ని ఇక్కడ నుండి వెళ్ళగొట్టి గుడిసెలు జెసిబి లతో కొలగొట్టి మీ భూముల్ని మొత్తం ఆక్రమించుకుంటామని బెదిరిస్తున్నారని నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు ఫారెస్ట్ అధికారులకు పోడు భూముల పై ఉన్న శ్రద్ధ తునికాకు మోదు నరికించడంపై లేదు కానీ కోట్లాది రూపాయలు 2020 నుండి రావలసిన తునికాకు బోనస్ ను ఫారెస్ట్ ఉన్నత అధికారులు వాళ్ళ ఖజానాల్లో పెట్టుకుంటే సిపిఎం రాష్ట్ర నాయకులు పోరాడి ఆ డబ్బులు క్రిందికి తీసుకువస్తే అట్టి డబ్బులు తునికి ఆకు సేకరణ చేసిన కూలీలకు పంచకుండా కుంభకోణం చేసి అధికారులే దండుకున్నారని(మాయం) చేశారని తునికాకు మోడెం (ప్రునింగ్) చేయకుండా చేసినట్లు లేదంటే ఎంతోకొంత చెల్లించి చేయించినట్లు నమోదు చేయించుకుంటున్నారని ఎవరైనా ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తే వాటికి సంబంధించిన లిస్టు కలలేదార్ల వద్ద ఉంటుంది ఆ లిస్టులు తీసుకురండి అని బుకాయిస్తున్నారని ఫారెస్ట్ అధికారులపై మండిపడ్డారు అదేవిధంగా జాతీయ రహదారులపై ఎలాంటి టోల్గేట్స్ పెట్టే అర్హత లేకున్నా అది ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని దండుకుంటున్నారని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం పునరాలోచన చేసి ఎంతవరకు అయితే సాగులో ఉందో అట్టి భూమిని వదిలేసి ట్రెంచ్ ఏర్పాటు చేసుకొని వాళ్ళని ఆందోళనకు గురి చేయొద్దని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోడు వ్యవసాయదారున్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ. పోదిల్లా చిట్టిబాబు. టిఎల్ రవి. ఎండి యాకూబ్. బండారి నరసింహులు. తోలెం కృష్ణయ్య. అంకుషావలి. బాలాజు రమేష్. లాజర్. రెడ్డి వెంకట్ రెడ్డి. సమ్మయ్య. దేవయ్య. గంగరాజు. సంజీవ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి ఊపిరి తీసిన ఉయ్యాల

**డుంబ్రిగుడ :**



అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలం సాగర పంచాయతీ మారుమూల కొదోంజొల గ్రామానికి చెందిన సోకేలి మాధవి(11) అనే చిన్నారి ఆదివారం ఉదయం 11గంటలకు ఉయ్యాల ఊగుతూ ఇరుక్కుపోయి మృతి చెందింది. తల్లి మూడు నెలల పసికందును చిన్నారి చేతిలో పెట్టి లాలించాలని గెడ్డకు వెళ్లింది. ఈ క్రమంలో తమ్ముడిని లాలించి నిద్రబుచ్చి ఉయ్యాల ఊగుతూ ప్రమాదవశాత్తు ఇరుక్కుపోయి మృతి చెందిందని చిన్నారి తండ్రి లొకిరాం బోరున విలపించారు వ్యవసాయ పనులు కావడంతో గ్రామంలో ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో చిన్నారిని కాపాడలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు తెలిపారు. మృతి చెందిన చిన్నారి కొసొంగుడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అయిదో తరగతి చదువుతోంది. చిన్నారి మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకుంది

# ప్రతి సమస్య పరిష్కారం అవుతుంది మున్సిపల్ కమిషనర్ అనూష



**కందుకూర్ అర్బన్ ఎంబీసీ**
ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని మున్సిపల్ కమిషనర్ అనూష పేర్కొన్నారు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని పలు వార్డు నుండి సమస్యల పరిష్కారానికి కార్యాలయానికి వచ్చి ఫైజ్లు కమిషనర్ కు అర్జీలు అందజేశారు ఈ సందర్భంగా వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత మున్సిపల్ అధికారులు ఉద్యోగులను విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు ఇదే సందర్భంలో ప్రజలతో మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ప్రజలు నేరుగా తన్ను సంప్రదించాలని సూచించారు కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ ఎస్పీ ఆదేశానుసారం

## రోడ్డు ప్రమాదాల అవగాహన కార్యక్రమం





**నమస్తే భారత్:-మరిపెడ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి "అరైవ్ అలైవ్" అనే కార్యక్రమాన్ని మహబూబాబాద్ ఎస్పీ ఆదేశానుసారం వాల్యతండా గ్రామపంచా యతీలో రోడ్డు ప్రమాదాల అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగ నాయక్ మాట్లాడుతూ "పోలీసుల కోసం హెల్మెట్లు పెట్టుకోకూడదు మనకోసం, మన కుటుంబం కోసం "హెల్మెట్ పెట్టుకోవాలని చెప్పడం జరిగింది. మైనర్ పిల్లలకు మోటార్ సైకిల్ ఇవ్వొద్దని, ఎంతోమంది మైనర్ పిల్లలు రోడ్డు ప్రమాదాల వల్ల వారి తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని.మిగిల్చిపోతున్నారని చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పోలీసు యంత్రాంగానికి సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనుషులు, ప్రజా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ ఒక ఆట...బెట్టింగ్ ఒక వ్యసనం:మీ జీవితాన్ని పందెంలో పెట్టకండి.

**నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 13**




-క్రికెట్ మత్తులో చిక్కుకున్న జీవితాలు...అప్పుల ఊబిలో ఆత్మఘోష..ఇది ఆట కాదు,అదృశ్య మృత్యుపాశం!-నీ ఫోన్ నీ కళ్లముందే నీ సమాధిని తవ్వుతోంది...మేల్కోయువతరా!యువత అంటే దేశానికి వెన్నెముక..తల్లిదండ్రుల ఆశల దీపం.కానీ నేడు ఐపీఎల్ బెట్టింగ్ అనే భయంకరమైన రక్కసి ఆ దీపాలను ఆర్పేస్తోంది.స్క్రీన్ మీద కనిపించే అంకెలు,రంగులు నిన్ను మాయ చేస్తున్నాయి.ఒక్క క్షణం నీ విచక్షణను పక్కన పెట్టి ఆలోచించు..నువ్వు గెలుస్తున్నావా?లేక నీ జీవితాన్ని పణంగా పెడుతున్నావా?నువ్వు వాడే ఆ బెట్టింగ్ యాప్స్ కేవలం డబ్బును మాత్రమే కాదు,నీ వ్యక్తిగత డేటాను కూడా దొంగిలిస్తాయి.నువ్వు గమనించకుండానే నీ కెమెరా,నీ మైక్రోఫోన్,నీ లొకేషన్ బుకీల చేతుల్లోకి వెళ్తాయి.అవతలి వ్యక్తికి తెలియకుండా నువ్వు బెట్టింగ్ పెడుతున్నాను అనుకుంటున్నావు..కానీ అవతలి వ్యక్తి(బుకీ)కి నీ బ్యాంక్ బ్యాలెన్స్ నుంచి నీ ఫోన్ గ్యాలరీ వరకు అన్నీ తెలుసు.నువ్వు ఒక కీలుబొమ్మవి మాత్రమే!బెట్టింగ్ అనేది కేవలం ఆర్థిక సమస్య కాదు,అదొక భయంకరమైన మానసిక రోగం.నిద్రలేని రాత్రులు ప్రతి బంతికి నీ గుండె వేగం పెరగడం,ఓడిపోతే వచ్చే కోపం,ఆందోళన నీ మెదడును నాశనం చేస్తాయి.ఆరోగ్య పతనం చిన్న వయసులోనే బీపీ,ఒత్తిడి,డిప్రెషన్ బారిన పడి యువత ప్రాణాలు కోల్పోతున్నారు.నువ్వు ఉండాల్సింది మైదానంలో లేదా జిమ్‌లో..ఆసుపత్రి బెడ్ మీద కాదు!నీ తల్లిదండ్రులు నిన్ను ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నారు.బెట్టింగ్ యాప్ లో రేట్లు చూడటం మానేసి,నీ పుస్తకాల్లోని పాఠాలు చూడు.నువ్వు ఐపీఎల్ లో సంపాదించే ఆ వందలు,వేల రూపాయలు నీ చదువు ఇచ్చే"గౌరవప్రదమైన ఉద్యోగం"ముందు ఎందుకు పనికిరావు.ఉన్నత స్థానంలో కూర్చుని సమాజాన్ని శాసించే స్థాయికి వెళ్లాలి గానీ,బుకీల ముందు చేతులు కట్టుకుని నిలబడే స్థాయికి దిగజారకు.క్రికెట్ అనేది ఒక కళ,ఒక ఉద్వేగం.దానిని ఆటగా మాత్రమే చూడు."ఆటను నువ్వు ఆస్వాదించాలి...కానీ ఆ ఆట నిన్ను ఆస్వాదించకూడదు (మింగేయకూడదు)"ఆటగాళ్లు మైదానంలో చెమట చిందించి కోట్లు సంపాదిస్తున్నారు..నువ్వు మాత్రం నీ ఇంట్లో ఫ్యాన్ కింద కూర్చుని నీ తల్లిదండ్రుల కష్టార్జితాన్ని బుగ్గిపాలు చేస్తున్నావు.మన రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది అత్యంత తీవ్రమైన నేరం.తెలంగాణ గేమింగ్ చట్టం-1974(సవరణ 2017)ప్రకారం ఇక్కడ 'గేమ్ ఆఫ్ స్కిల్' అనే మాటే లేదు.ఆన్‌లైన్‌లో రూపాయి పందెం కాసినా అది చట్టరీత్యా నేరమే.పట్టుబడితే మొదటిసారి 6 నెలల జైలు,రెండోసారి పట్టుబడితే 2 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు భారీ జరిమానా తప్పదు.బెట్టింగ్ నిర్వహించే బుకీలతో లేదా అక్రమ యాప్స్‌తో సంబంధం కలిగి ఉండటం క్రిమినల్ కాన్స్పిరసీ(కుట్ర)కిందకు వస్తుంది.పోలీసులు నీపై సెక్షన్ 420(మోసం)మరియు 120బి(నేరపూరిత కుట్ర) కింద కేసు నమోదు చేస్తే,కోర్టుల చుట్టూ తిరగడానికే నీ జీవితం సరిపోతుంది.ఇది నీ క్యారెక్టర్‌పై చెరిపివేయలేని మాయని మచ్చగా మిగిలిపోతుంది.చదువుకున్న యువతకు ఇది అతిపెద్ద శాపం.ఒక్కసారి నీపై బెట్టింగ్ కేసు నమోదై ఎఫ్ఐఆర్ లో నీ పేరు చేరితే,నీకు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం రావడం అసాధ్యం.ప్రైవేట్ కంపెనీలు బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్‌లో నిన్ను తిరస్కరిస్తాయి.నీ చేతిలో ఉన్న డిగ్రీ పట్టా కేవలం ఒక కాగితం ముక్కలా మిగిలిపోతుంది.బెట్టింగ్ యాప్స్‌లో నువ్వు చేసే లావాదేవీలు సైబర్ పోలీసుల నిఘాలో ఉంటాయి.అనుమానాస్పద లావాదేవీలు జరిగితే కింద నీ బ్యాంక్ అకౌంట్లు వెంటనే ఫ్రీజ్ చేయబడతాయి.అంతేకాదు,ఆ డబ్బు దేశ వ్యతిరేక శక్తులకు లేదా విదేశాలకు హవాలా మార్గంలో వెళ్తుంటే,నిన్ను దేశద్రోహిగా పరిగణించే ప్రమాదం ఉంది.చట్టం దృష్టిలో నువ్వు కేవలం ఒక నేరస్థుడివి మాత్రమే.నీ భవిష్యత్తు నీ చేతుల్లోనే ఉంది...ఆలోచించు!

# ఉప్పల్ కాంగ్రెస్ లో చేరికలు.



**ఉప్పల్ /:** ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు.పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలుతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు.కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో న్యూ శాంతినగర్ అధ్యక్షులు లక్ష్మయ్య ,జనరల్ సెక్రటరీ సైదులు , ఉపాధ్యక్షులు పరశురామ్ , జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ , శ్రీకాంత్ , మాజీ అధ్యక్షులు లకన్, గంట చంద్రశేఖర్ రెడ్డి , మెంబెర్స్ మత్స్యగిరి , యాదగిరి , ఉదయ్ , నర్సింహా , మల్లయ్య , కృష్ణ , దర్శన్ , ఉప్పలయ్య , మారయ్య, రాజు, సోమయ్య , సాయికుమార్ , సత్తయ్య , శివ , జనార్దన్, కిష్టయ్య, సుదర్శన్, పూరషోత్తం ఉన్నారు.ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి , వెంకటేష్ గుప్తా, అలుగుల అనీల్ కుమార్,జనగాం రామకృష్ణ ,అల్వల భాస్కర్ , నోముల సురేష్ , మోహన్ నాయక్,రంగుల శేఖర్, శివ,ధనలక్ష్మి,భవాని ,మమత, రాణి ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఐరన్ వోర్ ఇనుప ఖనిజాల నిక్షేపాలను జిందాల్ అనే కార్పోరేట్ సంస్థకు అప్పగించడం తగదు.



**సిపిఎం ఉలవపాడు వలేటివారిపాలెం ప్రాంతీయ కమిటీ డిమాండ్.**

**ఉలవపాడు** సిపిఎం ఉలవపాడు, వలేటివారిపాలెం ప్రాంతీయ కమిటీ సమావేశం కామ్రేడ్. దువ్వూరి. జాన్ అధ్యక్షతన ఈరోజు కందుకూరులో జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ యం. రమేష్ పాల్గొని మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ వలేటివారిపాలెం మండలం లోని అయ్యవారిపల్లి వద్ద కొండలలో ఉన్న సహజ సంపద అయిన ఐరన్ వోర్ నిక్షేపాలను జిందాల్ అనే కార్పొరేట్ కంపేని కి ఇవ్వటం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వమే వీటిని నిర్వహించాలని, సహజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని యం. రమేష్ కోరారు. వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి, చుండి, మాలకొండ, లింగసముద్రంలోని ఎర్రారెడ్డిపాలెం కొండలలో ఉన్న మ్యాగ్న టైట్ ఇనుప ముడిఖనిజాన్ని,గనులను విశాఖ స్టీల్ ప్లాంట్ కి కేటాయించాలని, ప్రభుత్వమే నోటిఫికేషన్ వేయాలని కోరారు. వలేటివారిపాలెం లింగసముద్రం ప్రాంతాలను యువతకి తద్వారా ఉపాధి అవకాశాలు కలుగుతాయని, కార్పొరేట్ సంస్థ అయినా జిందాల్ అప్ప చెప్పడం వలన నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరి సమీకరించి రాబోయే కాలంలో ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో వలేటివారిపాలెం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, కమిటీ సభ్యులు ఎస్.డి. గౌస్ భాషా, కత్తి. సుజాత, ఏలూరి. నాగార్జున, సాదు. చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటను మద్యం రహిత మండలంగా తీర్చిదిద్దుదాం

**: పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**బచ్చన్నపేట ఏప్రిల్ 13 :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలాన్ని మద్యం రహిత మండలం గా తీర్చిదిద్దుకుందామనిఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని చిన్న రామన్ చర్ల, నక్కవాని గూడెం, రామచంద్ర గూడెం, కొడవటూరు, కొన్నే, పడమటి కేశపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు ఎక్కువైందని, ఫలితంగా ప్రజలు తెల్లవారకముందే బెల్ట్ షాపుల్లోకి వెళ్లి మద్యం సేవించి అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు బార్లను తలపిస్తున్నాయని అన్నారు.అంతేకాకుండా ఎంఆర్పి ధరలకంటే అధికంగా వసూలు చేస్తూ, ప్రజల డబ్బులను దోచుకుంటున్నారన్నారు.గ్రామాల్లో బెల్ట్ షాపులు ఇష్ట రాజ్యాంగ నడుస్తున్న ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ మండలంలో నాలుగు గ్రామాల్లో మధ్య నిషేధం అమల్లో ఉందని, గ్రామాల్లో స్ఫూర్తిగా తీసుకొని ప్రతి గ్రామంలో మద్దిలేషణ అమలు చేసుకోవాలని సూచించారు. వారం రోజుల్లో మండలంలో బెల్ట్ షాపులన్నీ బందు చేయాలని, లేని పక్షంలో తానే వచ్చి షాపుల్లో లో సీసాలన్నీ పగలగొడతానని హెచ్చరించారు. పండించిన ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు.కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, సర్పంచులు ఆజాం ,వెంకటేష్, వినోద్ కుమార్, నీల కవిత, విజయ సోములు, మద్దికుంట రాద, పాకాల నాగలక్ష్మి, శ్రీధర్ గౌడ్,నాయకులు చల్లా శ్రీనివాసరెడ్డి, కోనేటి స్వామి ముసిని రాజు గౌడ్, అనిల్ రెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, తిరుమల్ రెడ్డి, అశ్విన్ కుమార్, కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, కనకయ్య గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్, స్వప్న, స్రవంతి, మేకల రాజు, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది రోజులుగా నీళ్లు బంద్..ఖాళీ బిందెలతోజడ్చర్ల మున్సిపాలిటీ ఎదుట ధర్నా




**జడ్చర్ల :** కాంగ్రెస్ పాలనలో తాగు, సాగునీటి కోసం ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. సకాలంలో కరెంట్ రాక, సరిపడా నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. మరోవైపు తాగు నీటి కోసం మహిళలు బిందెలతో మైళ్ల దూరం ప్రయాణించిచాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా భగీరథ నీళ్లు రాకపోవడంతో మహబూబ్‌నగర్ జిల్లాలో మహిళలు నిరసన చేపట్టారు.పది రోజులుగా మంచినీటి సరఫరా లేకపోవడంతో ఖాళీ బిందెలతో జడ్చర్ల మున్సిపాలిటీ ఎదుట పాత బజార్ మహిళలు ధర్నాకు దిగారు. తమ కాలనీలో ఒక్క బోరు కూడా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. వెంటనే తాగునీటి సరఫరా చేయాలని మహిళలు నినాదాలు చేశారు.

సమాచారం తెలుసుకున్న మున్సిపాలిటీ అధికారులు అక్కడికి చేరుకొని ప్రస్తుతానికి నీటి ట్యాంకర్ ను పంపిస్తామని.. ఆ తర్వాత తాగునీటి సరఫరా చేస్తమని హామీ ఇవ్వటంతో మహిళలు ధర్నా ను విరమించి అక్కడి నుంచి ఇండ్లకు వెళ్ళిపోయారు.

# ఆర్టీసీ బస్సుల బంద్ జేఏసీ కీలక పిలుపు



**హైదరాబాద్:**మరోసారి సమ్మె సైరన్ మోగనుంది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు సిద్ధ మవుతున్నారు. ఇప్పటికే ఈ మేరకు నోటీసు ఇచ్చారు. ఈ రోజున ఈ సమ్మె విషయంలో కీలక పరిణామాలు చోటు చేసుక ంటున్నాయి. ఈ నెల 23వ తేదీ నుంచి సమ్మెకు దిగుతున్నట్లు హెచ్చరించారు. దీంతో.. ఈ సాయంత్రం లేబర్ కమిషనర్‌తో ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులు భేటీ అవుతున్నారు. సమ్మె, తమ డిమాండ్లపై అధికారులతో చర్చించనున్నారు. అధికారుల నుంచి వచ్చే స్పందనను బట్టి సమ్మెపై ప్రకటన రానుంది.తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ జేఏసీ నేతలు ఈరోజు లేబర్ కమిషనర్‌తో భేటీ కానుండటం రాజకీయంగా, పాలన పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే ఈ నెల 20వ తేదీ నుంచి సమ్మెకు వెళ్లాలని కార్మిక సంఘాలు ప్రాథమికంగా నిర్ణయించాయి. కార్మికులు ఇప్పటికే సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక చర్చలకు పిలవకపోవడంపై జేఏసీ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. లేబర్ కమిషనర్‌తో జరిగే చర్చల అనంతరం సమ్మెపై తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. తమ డిమాండ్ల విషయంలో వెనక్కి తగ్గేదే లేదని, ఆర్టీసీని కాపాడుకోవడంతో పాటు కార్మికుల హక్కుల కోసం పోరాటం ఉధృతం చేస్తామని జేఏసీ నేతలు స్పష్టం చేశారు.అధికారులతో చర్చలు.. సమ్మె పై నిర్ణయం

కాగా, లేబర్ ఆఫీస్ వద్దకు కార్మికులందరూ చేరుకోవాలని ఆర్టీసీ జేఏసీ పిలుపునిచ్చింది. తమ డిమాండ్లపై గళమెత్తాలని కార్మికులకు సూచించింది. కార్మికులందరూ ఏకం కావాలని పిలుపు ఇచ్చింది. ఆర్టీసీ కార్మికుల వేతనాలు, సర్వీస్ సమస్యలు, బెనిఫిట్స్ వంటి అంశాలపై దీర్ఘ కాలంగా అసంతృప్తితో ఉన్నారు. సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల ఆందోళన తీవ్రత పెరుగుతోంది. ప్రభుత్వం తమ సమస్యలపై తక్షణ స్పందన ఇవ్వకపోతే సమ్మె తప్పదని జేఏసీ స్పష్టం చేసింది. ఇప్పటికే మార్చి 13వ తేదీన యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేసినట్లు వెల్లడించింది.

# రాజధాని ఎక్స్ ప్రెస్ లో కీలక మార్పు..



**హైదరాబాద్:**సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ (హజరత్ నిజాముద్దీన్ )కు వెళ్లే రాజధాని ఎక్స్ ప్రెస్ ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా మండు వేసవిలో ఢిల్లీ–సికింద్రాబాద్ మధ్య రాకపోకలు సాగించే వారి కోసం అదనంగా మరో కోచ్ ను అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికుల రద్దీని, వేసవిని దృష్టిలో ఉంచుకుని రైల్వే ఈ నిర్ణయం తీసుకుంది. కాబట్టి ఇకపై రాజధాని ఎక్స్ ప్రెస్ లో ప్రయాణించే వారు ఈ మార్పు గమనించాల్సి ఉంటుంది.సికింద్రాబాద్–హెచ్.నిజాముద్దీన్ రాజధాని ఎక్స్ ప్రెస్ (12438/12437)కు ఇకపై అదనంగా ఓ ఫస్ట్ ఏసీ కోచ్ ను కలుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ మార్పు నిజాముద్దీన్ నుంచి బయలుదేరే రాజధాని ఎక్స్ ప్రెస్ కు ఈ నెల 19వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. అలాగే సికింద్రాబాద్ నుంచి బయలుదేరే రాజధాని ఎక్స్ ప్రెస్ కు ఈ నెల 22వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు. ఈ కోచ్ ఇకపై శాశ్వతంగా కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు.

సికింద్రాబాద్ నుంచి నిజాముద్దీన్ కు రాజధాని ఎక్స్ ప్రెస్ రైలు (12437) ప్రతీ రోజూ మధ్యాహ్నం 12.50కు బయలుదేరుతుంది. ఇది ఇది మరుసటి రోజు ఉదయం 10.30కు నిజాముద్దీన్ కు చేరుకుంటుంది.

# టెట్ నోటిఫికేషన్ విడుదల.. ఎల్లుండి నుంచి దరఖాస్తుల స్వీకరణ

Telangana State Teacher Eligibility Test
TG – TET

**హైదరాబాద్:**టీజీ టెట్ పరీక్షల హాల్ టికెట్లను జూన్ మొదటి వారంలో హాల్ టికెట్లు విడుదల చేస్తారు. జూన్ 15వ తేదీ నుంచి జూన్ 30 వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించనున్నారు. ప్రతి రోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు.ఒక ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1000 పరీక్షా ఫీజు స్వీకరించనున్నారు. ఎస్టీ, ఎస్టీ, దివ్యాంగులకు రాయితీ కల్పించనున్నారు. ఇక జూలైలో ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంద

# దోస్త్ 2026 నోటిఫికేషన్ విడుదల.. ఎల్లుండి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ షురూ

DOST
Online Degree Admissions

**హైదరాబాద్:** రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం (2026–27)లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది.అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియక పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

# రేషన్ సరఫరా లో కీలక మార్పులు, తాజా మార్గదర్శకాలు



**హైదరాబాద్:** రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వేసవిలో ఎండల తీవ్రత కారణంగా లబ్ధిదారుల కోసం కొత్త నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్, మే, జూన్ నెలకు సంబంధించిన రేషన్ సరుకుల కోటాను ఈ నెలలోనే లబ్ధిదారులకు అందించనుంది. దీంతో మూడు నెలల కోటాను రేషన్‌కార్డుదారులు ఒకేసారి తీసుకోవచ్చు.అదే సమయంలో లబ్ధిదారులకు ఈ నెల 30వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు స్పష్టత ఇచ్చారు.ంషన్ లబ్ధిదారుల కోసం ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మూడు నెలల రేషన్ ప్రభుత్వం ఒకే సారి అందిస్తోంది. దీంతో.. రేషన్ దుకాణాల వద్ద భారీగా రద్దీ కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తాజా నిర్ణయం వెల్లడించింది. మూడు నెలల కోటాను రేషన్‌కార్డుదారులు ఒకేసారి తీసుకోవచ్చు. సాధారణంగా నెలలో 1 నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేస్తారు. కానీ మూడు నెలల రేషన్ ఒకేసారి అందిస్తుండటంతో మరింత సమయం ఇవ్వనున్నారు. ఇందు కోసం ఈ నెల 30వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీకి సిద్ధమైంది. ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ మొదలవ్వడంతో సర్వర్లలో సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. సర్వర్లపై ఒత్తిడి పెరగడం వల్ల ఈ పోస్ యంత్రాలు మొరాయిస్తున్నాయి. దీంతో, రద్దీ నియంత్రణతో పాటుగా లబ్ది దారుల్లో ఆందోళన తొలిగించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

ఈ నెలఖరు వరకు రేషన్ సరఫరా గడువు పొడిగింపు

రేషన్ పొందేందుకు డీలర్ల వద్ద పెద్ద సంఖ్యలో క్యూ లైన్లు కనిపిస్తున్నాయి. గ్రామాల్లో కూలీ పనులు మానుకుని మరీ రేషన్ షాపుల వద్ద గంటల పాటు వేచి ఉంటున్నారు. ఇప్పుడు రేషన్ తీసుకోకపోతే మరో మూడు నెలల వరకు రాదనే ఆందోళనతో షాపులకు పరుగులు తీస్తున్నారు. దీంతో, ఈ రద్దీ నియంత్రణతో పాటుగా అందరికీ రేషన్ అందేలా చర్యలు తీసుకుంటోంది. దీని లో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయించింది. 15వ తేదీ వరకే ప్రతీ నెలా రేషన్ ఇస్తుండటంతో.. సమయం సమీపిస్తున్న వేళ రద్దీ పెరుగుతోంది. దీంతో.. నెలాఖరు వరకు ఈ అవకాశం పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వృద్ధులు, మహిళలు రేషన్ సరుకుల కోసం గంటల తరబడి ఉండలేక అవస్థలు పడుతున్నారు. దీనిపై అధికారులు చర్యలు ప్రారంభించారు. రేషన్ సరుకుల స్టాక్ తగినంత స్థాయిలో అందుబాటులో ఉండదని, ఎప్పటికి అప్పుడు డిమాండ్‌కు అనుగుణంగా స్టాక్ పంపిణీ జరుగుతుందని స్పష్టం చేసారు.

# హైదరాబాద్ టూ కొచ్చి.. తక్కువ ధరకే అదిరిపోయే టూర్ ప్యాకేజీ..




**హైదరాబాద్:** కేరళ అందాలు చెప్పాలంటే మాటలు చాలవు. దేశంలోని అత్యంత సుందరమైన ప్రకృతి రమణీయమైన ప్రదేశాల్లో కేరళ ఒకటిగా ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో కేరళలో ఉన్న సహజమైన ప్రకృతి అందాలు మరే రాష్ట్రంలోనూ మనకు కనిపించవు. అందుకే కేరళను గాడ్స్ ఓన్ కంట్రీగా పిలుస్తుంటారు. పర్యటకులకు స్వర్గధామంగా ఇక్కడి ప్రదేశాలు కనువిందు చేస్తాయి. ఇక వేసవిలో ఎక్కువ మంది పర్యటకులు కేరళను సందరి ్శంచేం దుకు ఇష్ట పడుతుంటారు. ఇక్కడి టీ, కాఫీ తోటలు, కొండలు, కోనలు, జలపాతాలు, ఘాట్ రోడ్లు.. ఒక్కటేమిటి అన్నీ పర్యటకుల్ని మంత్ర ముగ్ధుల్ని చేస్తాయి. అయితే కేరళలోని కొచ్చి ప్రదేశం పర్యటకులకు స్వర్గధామంగా ఉంటుంది. కొచ్చి ప్రాంతాన్ని అరేబియా సముద్రపు రాణి అని పిలుచుకుంటారు. కేరళలోని కొచ్చిలో చారిత్రక ఫోర్ట్, బ్యాక్ వాటర్స్, సుగంధ ద్రవ్యాల తోటలు ఈ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఇక్కడి ప్రకృతి అందాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలు టూరిస్టులకు కొత్తగా అనిపిస్తాయి. ఇక హైదరాబాద్ నుంచి కొచ్చి టూర్ తక్కువ ధరలోనే ముగిం చుకోవచ్చు. ప్లాన్ చేసుకుంటే చాలు భాగ్యనగరం నుంచి కొచ్చి టూర్ ఈజీగా పూర్తి అవుతుంది.హైదరాబాద్ నుంచి కొచ్చి విమాన మార్గంలో వెళ్తే గంటన్నరలో చేరుకోవచ్చు. విమాన ప్రయాణం ఖర్చు రూ. 3000 నుంచి రూ. 7000 వరకు ఉంటుంది. ఇక ముందుగా బుకింగ్ చేసుకున్నవారికి ఖర్చు చాలా తక్కువగానే ఉంటుంది. ఇక రెండో ఆప్షన్.. రైలులో ప్రయాణిస్తే 22 నుంచి 24 గంటల్లో కేరళలోని కొచ్చి చేరుకోవచ్చు. ఇక రైలు ప్రయాణం ఖర్చు కేవలం రూ. 600 నుంచి రూ. 2000 మధ్యలో ఉంటుంది. ఇక మూడో మార్గం రోడ్డు మార్గం ద్వారా బస్సులో ప్రయాణిస్తే 15 గంటల్లో కొచ్చి చేరుకోవచ్చు. రూ. 3000 వరకు టికెట్ ఖర్చు అవుతుంది.

# అమెరికాలో 'తెలుగు' అందాలు చిలకలూరిపేట చిన్నది ఎం కరీంనగర్ క్వీన్



**కరీంనగర్ :**టెక్సాస్ వేదికగా జరిగిన అందాల సమరంలో తెలుగు అమ్మాయిలు తళుక్కుమన్నారు. సాఫ్ట్‌వేర్ కోడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ మాత్రమే కాదు.. ర్యాంప్ వాక్‌లోనూ తమకు సాటిలేరని నిరూపించారు. అమెరికా వ్యాప్తంగా ఏడు నెలల పాటు సాగిన 'మిస్ తెలుగు యూఎస్‌ఏ 2026' పోటీల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన అముల్య బల్మూరి విశ్వసుందరి కిరీటాన్ని కైవసం చేసుకుని వార్తల్లో నిలిచారు.బ్యాంకర్ టు బ్యూటీ క్వీన్: అముల్య అద్భుత ప్రయాణం!కరీంనగర్ జిల్లా చిట్యాలపల్లికి చెందిన అముల్య, ప్రస్తుతం డల్లాస్‌లో నివసిస్తున్నారు. రిటైర్డ్ ఐడీసీఏడీ అధికారి బీ. శ్రీనివాస్ రావు, రమల దంపతుల కుమార్తె అయిన ఈమె.. కేవలం అందగత్తె మాత్రమే కాదు, బహుముఖ ప్రజ్ఞాశాలి. భోజరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల నుంచి ఐటీలో మాస్టర్స్ పూర్తి చేసి, ప్రస్తుతం ప్రపంచ ప్రఖ్యాత గోల్డ్‌మన్ శాక్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వృత్తిరీత్యా బిజీగా ఉన్నా, ప్రవృత్తిగా రాతను ఇష్టపడే ఆమె కథలకు ఆన్‌లైన్‌లో 90 వేల మందికి పైగా ఫాలోవర్లు ఉండటం విశేషం.అమెరికా వ్యాప్తంగా 100 మందికి పైగా సుందరీ మణులు పోటీపడగా.. పట్టుదల, నిబద్ధతతో ఫైనల్స్‌కు చేరిన 25 మందిని వెనక్కి నెట్టి అముల్య విజేతగా నిలిచారు. ఏప్రిల్ 4న జరిగిన గ్రాండ్ ఫైనల్‌లో ప్రముఖ సినీనటి లయ ఆమెకు కిరీటాన్ని అలంకరించారు. ఇప్పటికే న్యూయార్క్ ఫ్యాషన్ వీక్‌లో ర్యాంప్ వాక్ చేసి మెప్పించిన 26 ఏళ్ల అముల్య, ఇప్పుడు తెలుగు లోగిళ్ల కీర్తిని అమెరికా వేదికపై చాటి చెప్పారు.

# కోతుల కోసం పెట్టిన విష గుళికలు తిని బాలుడు మృతి ములుగు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది



**ములుగు జిల్లా :**ములుగు జిల్లా గోవిందరావుపేటలోని కోతుల బెడద ఎక్కువగా ఉంది. దీంతో కోతులను చంపేందుకు అంగన్‌వాడీ కేంద్రంలోని నర్సరీ ప్రాంతంలో గ్రామ పంచాయతీ సిబ్బంది విషగుళికలను పెట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు ఇచ్చే బాలామృతంలో వాసన లేకుండా ఉండే విష గుళికలను కలిపి పెట్టారు.ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు శ్రవణ్ కుమారుడు హర్షిత్ నందన్ (4) ఆదివారం సాయంత్రం స్నేహితులతో ఆడుకుంటూ అంగన్‌వాడీ కేంద్రం సమీ పంలోకి వెళ్లాడు. ఆ సమయంలో విష గుళికలు కలిపిన బాలామృతం చూశాడు. దాన్ని తినేశాడు. అనంతరం అస్వస్థతకు గుర వ్వడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వరం గల్ ఎంజీఎం తరలిచారు. అక్కడే చికిత్స పొం దుతూ హర్షిత్ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు.

# మహిళా రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దు: ఎంపీ డీకే అరుణ



**హైదరాబాద్, ఏప్రిల్ 13:** మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఎన్డీయే కూటమి పార్టీల నేతలు చెబుతున్నారు. మహిళా రిజర్వేషన్ అంశానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇస్తూనే డీలిమిటేషన్‌పై విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్.. పార్లమెంటు, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిథ్యం పెంచడానికి సాయపడుతుందని డీకే అరుణ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్ష పార్టీలకు ఆమె సూచించారు. ఈ రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లో మహిళలకు సమాన అవకాశాలు లభిస్తాయని, దీనికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మద్దతు అవసరమని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇలాంటి చట్టాలు మహిళలకు చాలా మేలు చేస్తాయని ఎంపీ తెలిపారు. రిజర్వేషన్లతో చట్టసభల్లో మహిళల ప్రాతినిథ్యం పెరుగుతుందని డీకే అరుణ అన్నారు.అలానే డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదన్నారు. తాము కూడా దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వబోమని చెప్పారు.

# వివేకా దర్యాప్తు వ్యవహారంలో అనూహ్య పరిణామం



**అమరావతి :** సంచలనంగా మారిన వివేకా హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. 2024 నుంచి ఈ కేసు ఎన్నో మలుపులు తీసుకుంది. హత్య కేసును విచారించిన సీబీఐ నివేదిక సమర్పించింది. అటు సుప్రీం కోర్టులోనూ విచారణ సాగింది. భవిష్యత్ విచారణ విషయంలో అనేక అంశాలు తెర మీదకు వస్తున్నాయి. ఈ సమయంలో వివేకా కూతురు సునీతా రెడ్డి తాజాగా హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్ ఆసక్తికరంగా మారుతోంది.వివేకా హత్య కేసు కొత్త మలుపు తీసుకుంది. ఈ కేసు లో తదుపరి దర్యాప్తును కొనసాగించేలా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఆదేశాలు ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను వివేకా కూతురు సునీతా రెడ్డి దాఖలు చేశారు. ఈ కేసులో కొన్ని కోణాలపై సీబీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయలేదని, పలు అనుమానాలకు సమాధానాలు రాలేదని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అందువల్ల మరింత సమగ్ర తదుపరి దర్యాప్తు జరపాలని హైకోర్టును కోరారు. పిటీషన్ లో సునీత పలు కీలక అంశాలను ప్రస్తావించారు. కాగా.. ఈ కేసు ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తులో ఉంది. గతంలో సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం కొన్ని వ్యక్తుల మధ్య జరిగిన ఫోన్ కాల్ డేటా సహా పలు సాంకేతిక ఆధారాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టింది. తదుపరి దర్యాప్తులో కొందరి పాత్ర లేదని పేర్కొంటూ సీబీఐ కోర్టుకు ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది.పిటీషన్ లో సునీత కీలక అంశాల ప్రస్తావనకాగా, ఈ దర్యాప్తుపై పిటిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజాగా సునీతా రెడ్డి తన పిటిషన్‌లో పలు కీలక విషయాలను పేర్కొన్నారు. పలు సందేహాలకు సీబీఐ దర్యాప్తులో సమాధానం రాలేదని తెలిపారు. కొన్ని కోణాల్లో విచారణ పూర్తిగా జరగలేదని అన్నారు. ఈ కేసులోని కొన్ని అనుమానాస్పద అంశాలను విస్మరించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అందువల్ల సీబీఐ కోర్టు ఉత్తర్వుల ను రద్దు చేసి, కేసులో ఇంకా స్పష్టత లేని అంశాలపై మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించాలని హైకోర్టును అభ్యర్థించారు. కాగా.. ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో ఈరోజు(సోమవారం) విచారణ జరుగుతోంది. కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ తాజా పిటిషన్‌తో వివేకా కేసు దర్యాప్తు మరింత కీలక మలుపు తిరిగే అవకాశం ఉం దనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దీంతో.. ఇప్పుడు కోర్టు నిర్ణయం పై ఆసక్తి నెలకొంది.

# విశాఖ సికింద్రాబాద్ వందే భారత్ కు మరో హాల్ట్, ఆ 9 ఎక్స్‌ప్రెస్ లు ఇక రెగ్యులర్ గా




**విశాఖ :** రైల్వే శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ రైళ్లకు ఆదరణ పెరుగు తున్న వేళ.. మరింత విస్తరించాలని నిర్ణయించింది. అందులో భాగంగా ప్రస్తుతం విశాఖ నుంచి సికింద్రాబాద్ వరుకు నడుస్తున్న వందేభారత్ కు మరో ప్రధాన స్టేషన్ లో హాల్టింగ్ సౌకర్యాన్ని కల్పించింది. అదే విధంగా ప్రస్తుతం స్పెషల్ రైళ్లుగా నడుస్తున్న తొమ్మిది ఎక్స్ ప్రెస్ లను రెగ్యులర్ రైళ్లుగా మార్పు చేసారు. ప్రయాణీకుల నుంచి వస్తున్న ఆదరణ మేరకు ఈ నిర్ణయాల అమలుకు సిద్ధమయ్యారు. సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఇక నుంచి తాడేపల్లి గూడెం రైల్వే స్టేషన్‌లో కూడా ఆగనుంది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి భూపతిరాజు వెల్లడించారు. స్థానికుల నుంచి వచ్చిన వినతులను రైల్వేశాఖ దృష్టికి భూపతిరాజు తీసుకెళ్లటంతో.. రైల్వేశాఖ ఈ మేరకు సానుకూలంగా స్పందించింది. దీంతో తాడేపల్లిగూడెం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వందే భారత్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. తాడేపల్లిగూడెం కు వందేభారత్ రాకపోకల వేళలను రైల్వే శాఖ అధికారికంగా ప్రకటించనుంది. అదే విధంగా రైల్వేకు సంబంధించి కీలక అంశాలను మంత్రి భూపతిరాజు వెల్లడించారు. గతంలో ఉన్న 9 ప్రత్యేక రైళ్లను ఇప్పుడు రెగ్యులర్ సర్వీసులుగా మార్చినట్లు ప్రకటించారు. సికింద్రాబాద్–అనకా పల్లి (17043/44), చర్లపల్లి – భువనేశ్వర్ న్యూ ఎక్స్‌ప్రెస్ (17067/68) రైళ్లు ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు స్టేషన్లలో ఆగుతాయని తెలిపారు.రెగ్యులర్ ఎక్స్ ప్రెస్ లుగా తొమ్మిది స్పెషల్ ట్రైన్స్ అదే విధంగా చర్లపల్లి – అనకాపల్లి (17045/46), చర్లపల్లి – అ నకాపల్లి (17053/54), కాకినాడ టౌన్ – హిసార్ ఎక్స్‌ప్రెస్ (17 295/96) రైళ్లు తాడేపలి గూడెంలో నిలుపుదల సౌకర్యం కలిగి ఉన్నాయన్నారు. నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల ప్రయాణికుల కోసం తిరుపతి – నరసాపురం (17427/28) రైలు ఆకివీడు, భీమవరం టౌన్, ఆగుతుందన్నారు.

# ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం: టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు



**నిర్మల్, ఏప్రిల్ 13:** పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్‌ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు.తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద హైడ్రామా.. అడ్వకేట్‌కు డ్రంకెన్ టెస్ట్



**హైదరాబాద్, ఏప్రిల్13 :** హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రముఖ గాయని మంగ్లీ కేసుకు సంబంధించి.. ఫిర్యాదు చేయడానికి వచ్చిన అడ్వకేట్‌కు, పోలీసులకు మధ్య జరిగిన ఘటన హైడ్రామాగా మారింది. మంగ్లీ కేసులో బాధితుల తరపున ఫిర్యాదు ఇవ్వడానికి అడ్వకేట్ సుబ్బారావు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. అయితే బాధితులను వెంట తీసుకుని వస్తేనే ఫిర్యాదు స్వీకరిస్తామని ఇన్‌స్పెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమయంలో అడ్వకేట్ సుబ్బారావు ప్రవర్తనపై ఇన్‌స్పెక్టర్ అనుమానం వ్యక్తం చేశారు. ఆయన మద్యం సేవించారా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు డ్రంకెన్ టెస్ట్ చేయాలని నిర్ణయించారు. టెస్ట్ చేసిన తర్వాత మాత్రమే స్టేషన్‌లోకి అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత, వాగ్వాదం చోటుచేసుకుంది. డ్రంకెన్ టెస్ట్ ఫలితం..చివరికి పోలీసులు అడ్వకేట్‌కు డ్రంకెన్ టెస్ట్ నిర్వహించారు.

# అలిపిరితో పాటు తిరుమలలో



**తిరుమల :** శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ విస్తృత స్థాయిలో లగేజీ డిపాజిట్, డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేసి సమ ర్థవం తంగా నిర్వహిస్తోంది. భక్తులు దర్శనం, సేవలు, కాలినడక యాత్ర సమయంలో తమతో తీసుకువచ్చే లగేజీ, బ్యాగులు, సెల్ ఫోన్లను భద్రంగా ఉంచుకునేందుకు తిరుమలతో పాటు కాలినడక మార్గాల్లో కలిపి మొత్తం 80 కౌంటర్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 394 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో నిరం తరంగా సేవలందిస్తున్నారు.అలిపిరి, శ్రీవారి మెట్టు కాలినడక మార్గాల ద్వారా తిరుమలకు చేరుకునే భక్తుల కోసం ప్రత్యేక డిపాజిట్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలిపిరి వద్ద ఏడు ఏడు 7 కౌంటర్లు ఉన్నాయి. ఇక్కడ 46 మంది సిబ్బంది మూడు షిఫ్ట్ లల్లో పని చేస్తోన్నారు. ఒకేసారి 10,194 లగేజీలను డిపాజిట్ చేయవచ్చు. శ్రీవారి మెట్టు వద్ద రెండు కౌంటర్లు ఉన్నాయి. ఇక్కడ 3,025 లగేజీలను డిపాజిట్ చేయవచ్చు. ఆయా కౌంటర్లల్లో లగేజీ డిపాజిట్ చేసిన భక్తులు తిరుమలలోని డెలివరీ కేంద్రాల్లో సులభంగా తిరిగి పొందే సౌకర్యాన్ని టీటీడీ కల్పించింది.తిరుమలలో.. ఫ్రీ హాల్– 10, వైకుంఠం క్యూకాంప్లెక్స్– 2 కౌంటర్లు, నారాయణగిరి షెడ్ – 8, డీడీ హాల్– 3, రూ.300 హాల్– 5, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ అప్ స్కానింగ్– 2 అందుబాటులో ఉన్నాయి. మూడు షిఫ్టుల్లో ఇక్కడ సిబ్బంది విధి నిర్వహణలో ఉంటోన్నారు. తలనీలాలు సమర్పించే భక్తుల సౌకర్యార్థం కల్యాణకట్ట సమీపంలో కూడా ప్రత్యేక కేంద్రాలను టీటీడీ ఏర్పాటయ్యాయి. కేకేసీ 1, 2, 3– 3 కౌంటర్లు ఉన్నాయి. సుపథం కౌంటర్, సీనియర్ సిటిజన్ / దివ్యాంగులు, వాక్యూసి–1 మెయిన్ గేట్ వద్ద ఒక్కో లగేజీ కౌంటర్ అందుబాటులో ఉంది. డిపాజిట్ చేసిన లగేజీని తిరిగి పొందేందుకు పలుచోట్ల డెలివరీ కేంద్రాలు ఉన్నాయి. జీఎన్సీ వద్ద అలిపిరి ఫుట్‌పాత్ డెలివరీ– 5, శ్రీవారి మెట్టు, పీఏసీ–4, 1– 4 కేంద్రాలు– 16 కౌంటర్లు, 4, 5, 7, 8 ఏర్పాటు చేసింది.

# ఒంటి పూట బడుల వేళల్లో మార్పు, ఇక నుంచి




**అమరావతి :** భానుడి ప్రతాపం రోజురోజుకీ పెరుగుతోంది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటోంది. వడగాల్పులు వీస్తు న్నాయి. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. రానున్న రోజుల్లో మరింతగా ఎండ తీవ్రత పెరుగుతుందనే హెచ్చరికలు జారీ అవుతున్నాయి. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒంటి పూడ బడులు కొనసాగుతున్నాయి. అయితే, బడి వదిలే సమయం వేళ ఎండ తీవత్ర విద్యార్థుల పైన పడుతోంది. దీంతో.. ఇప్పుడు ఒంటి పూట బడుల వేళల మార్పు పైన ప్రభుత్వానికి వినతులు అందు తున్నాయి.పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పలు జిల్లాల్లో ఉక్క పోత తీవ్రంగా ఉంటోంది. ఉదయం 8 గంటల తరువాత బయటకు వెళ్లాలంటే ఆలోచించాల్సి వస్తోంది. కాగా, వేసవి ప్రభావం పెరుగుతున్న వేళ ప్రభుత్వం ఒంటిపూట బడులు అమల్లోకి తెచ్చింది. మార్చి 16వ తేదీ నుంచి ఒంటి పూట బడులు అమలు అవుతున్నాయి. అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజూ ఉదయం 7:45 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే క్లాసులు నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రయివేటు విద్యా సంస్థలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తరగతులు కొనసాగిస్తున్నారు. ఇదే సమయంలో విద్యార్థులకు ఎండ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉదయం పాఠశాల ప్రారంభ సమయంలో యథావిధిగా రాగిజావ, మధ్యాహ్నం తరగతులు ముగిసిన తర్వాత మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని నిర్దేశించింది.ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాల వినతికాగా, ఈ నెల 23వ తేదీ వరకు ఒంటి పూట బడులు కొనసాగనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి సెలవులు ఖరారు చేసారు. ఇప్పటికే పలు పాఠశాలల్లో పరీక్షలు జరుగుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ కొనసాగుతోంది. తెలంగాణ లో ఇంటర్ ఫలితాలు ప్రకటించారు. ఏపీలో ఈ నెల 18 లేదా 19 తేదీన ఇంటర్ ఫలితాలను ప్రకటించనున్నారు. కాగా.. పెరుగుతున్న ఎండ తీవ్రత వేళ ఒంటి పూట బడుల నిర్వహణ వేళల మార్పు పైన ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాల నుంచి వినతులు అంద తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు ఉదయం 11 గంటల వరకే ఒంటి పూట బడులు కోరింది.

# ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు




**నిర్మల్, ఏప్రిల్ 13:** పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్‌ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు.సీఎం రేవంత్ వ్యాఖ్యలు బాధాకరం...తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ చేస్తోందని తెలిపారు.

# బ్రెయిన్ డెడ్ యువకుడి అవయవదానం... 8 మందికి పునర్జన్మ




**సంగారెడ్డి, ఏప్రిల్ 13:** సంగారెడ్డి జిల్లా కొత్లాపూర్ గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్(22) తాను చనిపోతూ ఎనిమిది మందికి పునర్జ న్మనిచ్చి సమాజానికి ఆదర్శంగా నిలిచాడు. రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి కుటుంబ సభ్యులు మానవత్వం చాటుతూ అవయవదానానికి ముందుకు వచ్చారు. బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం కోసం కోచింగ్ తీసుకుంటున్నాడు ఉదయ్ కిరణ్. ఈ నెల 4న హైదరాబాద్‌లోని నిజాంపేట బస్టాండ్‌లో బస్సు ఎక్కుతుండగా కళ్లు తిరిగి కిందపడ్డాడు.తలకు తీవ్ర గాయం కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ నెల 11న బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్లు వెల్లడించారు. దీంతో అవయవదానం చేసేందుకు కుటుంబసభ్యులు ముందుకు వచ్చారు. ఎనిమిది మందికి పునర్జన్మ ప్రసాదించాడు ఉదయ్ కిరణ్. యువకుడి మరణం కుటుంబానికి దుఃఖాన్ని మిగిల్చినా.. అతని వెలుగులు నింపాయి.

# అద్దం పగిలితే ఏంటి.. హెల్మెట్ పెట్టుకుని నడుపుతాం.. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్య సమాధానం



**ప్రకాశం జిల్లా :** బస్సు ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకుల తీరు మాత్రం మారడం లేదు. ప్రయాణికుల ప్రాణాల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దానికి ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ డ్రైవర్ తీరే దానికి ఉదాహరణగా చెప్పొచ్చు. అద్దం పగిలిన బస్సు నడపడమే కాకుండా.. ఇదేంటని ప్రయాణికులు ప్రశ్నిస్తే వారికి నిర్లక్ష్యపు సమాధానమిచ్చాడు. దానికి సంబం ధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.శ్రీలక్ష్మీనరసింహ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఆదివారం రాత్రి 9.45గంటలకు మార్కాపురం నుంచి బెంగళూరుకు వెళ్లాల్సి ఉంది. అయితే బస్సు మార్కాపురం కోర్టు కూడలికి వచ్చిన తర్వాత 36 మంది ప్రయాణికులు దాని వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలోనే బస్సు ముందు అద్దం పగిలిపోయి ఉందని ప్రయాణికులు గుర్తించారు. అద్దం లేకుండా ఎలా వెళ్తారని డ్రైవర్లు మస్తాన్, రసూల్‌ను ప్రయాణికులు ప్రశ్నించారు.అందుకు ప్రైవేటు బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యంతో అహంకారంగా సమాధానమిచ్చారు. అద్దం పగిలితేనేం? హెల్మెట్ పెట్టుకుని బస్సును నడుపుతామని చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన ప్రయాణికులు దిగారు.

# టాస్ గెలిచిన రాజస్థాన్.. సన్‌రైజర్స్ బ్యాటర్లు దంచేస్తారా..



పంతొమ్మిదో సీజన్‌లో బౌలర్ల వైఫల్యంతో ఓటముల పాలవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండో (రా=ఎ) విజయంపై కన్నేసింది. వరసగా రెండు పరాజయాలకు చెక్ పెట్టాలనే కసితో ఉన్న ఇషాన్ కిషన్ బృందం టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతోంది. ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్థాన్ సారథి రియాన్ పరాగ్ బౌలింగ్ తీసుకున్నాడు.వైల్డ్ ఫైర్ ఆటతో పంతొమ్మిదో సీజన్‌లో దూసుకెళ్లాలనుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడింది. నాలుగింట మూడు ఓటములతో నిరాశపరిచిన హైదరాబాద్ సొంత గడ్డపై విజయంతో ముందంజ వేయాలనే పట్టుదలతో ఉంది.

మరోవైపు వైభవ్ సూర్యవంశీ, యశస్వీ జైస్వాల్ మెరుపులు.. బర్గర్, ఆర్చర్, రవి బిష్ణోయ్ విజృంభణతో వరుసగా నాలుగు విజయాలతో టాప్‌లో ఉన్న రాజస్థాన్ గెలుపుపై ధీమాతో ఉంది. రికార్డులను గమనిస్తే రాజస్థాన్‌పై ఆరెంజ్ ఆర్మీదే పైచేయి. ఇరుజట్లు 21 సార్లు తలపడగా హైదరాబాద్ ఏకంగా 12 దఫాలు విజయం సాధించింది. రాజస్థాన్ మాత్రం 9 సార్లే గెలుపొందింది.సన్‌రైజర్స్ తుది జట్టు : అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్(కెప్టెన్, వికెట్ కీపర్), క్లాసెన్, సలిల్ అరోరా, అనికేత్ వర్మ, నితీశ్ రెడ్డి, హర్ష్ దూబే, శివాంగ్ కుమార్, ప్రఫుల్ హింగే, ఇషాన్ మలింగ.ఇంప్యాక్ట్ సబ్స్ -- స్మరన్ రవిచంద్రన్, షకీబ్ హుస్సేన్, లివింగ్‌స్టోన్, శివం మావి, హర్షల్ పటేల్.రాజస్థాన్ తుది జట్టు : యశస్వీ జైస్వాల్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రియాన్ పరాగ్(కెప్టెన్), బ్రిజేష్ శర్మ.

# హార్దిక్ అవుట్ తో కృనాల్ వైల్డ్ సెలబ్రేషన్స్- ఆ వివాదమే అసలు కారణమా

వేళ పాండ్యా బ్రదర్స్ మధ్య ఏం జరుగుతోంది. ఈ ఇద్దరికీ టీ20 క్రికెట్ లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఇద్దరు వేర్వేరు టీంలు అయినా.. మ్యాచుల సందర్భంలో చాలా సన్నిహితంగా మెలిగే వారు. ఇద్దరి మధ్య మంచి సత్సంబంధాలు ఉండేవి. కాగా.. కొంత కాలంగా పాండ్యా బ్రదర్స్ మధ్య సంబంధాలు సరిగ్గా లేవనే చర్చ ఉంది. తాజా మ్యాచ్‌లో ఇవి నిజమే అనే విధంగా ఈ ఇద్దరి వ్యవహార శైలి కనిపించింది. హార్దిక్ అవుట్ అయిన వేళ కృనాల్ స్పందించిన తీరు ఈ అనుమానా కు బలం పెంచింది. ఈ ఇద్దరి మధ్య విభేదాల వెనుక ఆ వివాదమే అసలు కారణం అనే చర్చ జరుగుతోంది.కృనాల్ పాండ్యా - హార్దిక్ పాండ్యా. ఈ ఇద్దరు ప్రస్తుత ఐపీఎల్ లో వేర్వేరు టీంలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలోనూ ఇదే రకంగా ఉన్నా.. గ్రౌండ్ లో మాత్రం ఇద్దరూ చాలా సన్నిహితంగా ఉండేవారు. అయితే.. తాజాగా ముంబాయిలో బెంగళూరు వర్సస్ ముంబాయి ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఈ ఇద్దరి తీరు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చగా మారింది. మ్యాచ్ జరుగుతు త సేపు ఇద్దరు సోదరులు



ఒకరినొకరు కనీసం కళ్లలోకి కూడా చూసుకోలేదు. హార్దిక్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఆర్‌సీబీ తరపున ఫీల్డింగ్ చేస్తున్న కృనాల్ చాలా దూరం మెయింటైన్ చేశారు. వీరిద్దరి మధ్య గతంలో ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు ఇసుమంతైనా కనిపించలేదు. కాగా, హార్దిక్ పాండ్యా అవుట్ అయినప్పుడు కృనాల్ చాలా దూకుడుగా సంబరాలు చేసుకున్నారు. గాలిలోకి ఎగురుతూ, ఆవేశంగా అరుస్తూ ఆయన చేసిన హంగామా పైన సోషల్ మీడియాలో నెటిజెన్లు స్పందిస్తున్నారు.ప్రత్యర్థి జట్టులో కీలక ఆటగాడు అవుట్ అయితే సంబర పడటం సాధారణమే అయినా... ఇక్కడ, కృనాల్ ప్రవర్తన అతిగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో గతంలో వెలుగు లోకి వచ్చిన విభేదాలే ఇప్పటికీ వీరిద్దరి మధ్య గ్యాప్ కు కారణమనే విశ్లేషణలు మొదలు అయ్యాయి. హార్దిక్ తన భార్య నటాషా స్టాంకోవిచ్‌తో విడాకులు తీసుకున్న తర్వాత పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని చెబుతున్నారు. నటాషాతో కృనాల్ దంపతులు సన్నిహితంగా ఉండటం గ్యాప్ కు ఒక కారణంగా ప్రచారంలో ఉంది. హార్దిక్ ఐసీసీ ట్రోఫీ గెలిచినప్పుడు కూడా కృనాల్ సోషల్ మీడియాలో కనీసం విష్ చేయకపోవడం అప్పట్లోనే చర్చ జరిగింది. కుటుంబ వ్యవహారాలే ఇప్పుడు ఆటలో ఇద్దరు సోదరుల మధ్య గ్యాప్ ను పెంచాయా.. లేక, కృనాల్ తన్న సోదరుడిగా కాకుండా.. కీలక సమయంలో హార్దిక్ అవుట్ తో సంబరాలు చేసుకున్నారా అనే అంశం పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రెండు టీంలు రానున్న రోజుల్లో తలపడే సమయం లో ఇక.. పాండ్యా బ్రదర్స్ పైనే అందరూ ఫోకస్ చేయటం ఖాయంగా కనిపిస్తోంది.

# ధురందర్ 2 కంటే లాంగ్ మ్యాచ్! ఐపీఎల్‌లో సరికొత్త రికార్డు



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్, ఆర్సీబీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఓ అరుదైన రికార్డును నెలకొల్పింది. సాధారణంగా టీ20 మ్యాచ్‌లు నాలుగు గంటల్లోపు ముగుస్తాయి. కానీ వాంఖడే స్టేడియంలో జరిగిన ఈ పోరు ఏకంగా 4 గంటల 23 నిమిషాల పాటు సాగింది. సూపర్ ఓవర్ లేకుండా ఐపీఎల్ చరిత్రలో అత్యంత సుదీర్ఘ కాలం పాటు జరిగిన మ్యాచ్‌గా ఇది రికార్డు సృష్టించింది. రాత్రి 7 గంటలకు టాస్ పడగా.. చివరి బంతి పడేసరికి సమయం దాదాపు రాత్రి 11:45 దాటిపోయింది.

ఈ సుదీర్ఘ మ్యాచ్‌పై సోషల్ మీడియాలో నెటిజన్లు ఫన్నీ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ మాజీ టీమ్ డైరెక్టర్ జాయ్ భట్టాచార్య స్పందిస్తూ.. "ధురంధర్ 2 సినిమా కంటే ఎక్కువ సేపు జరిగిన మొదటి ఐపీఎల్ మ్యాచ్ ఇదే" అంటూ సరదాగా ట్వీట్ చేశారు. 'ధురంధర్: ది రివెంజ్' సినిమా రన్-టైమ్ సుమారు 3 గంటల 50 నిమిషాలు కాగా.. ఈ క్రికెట్ మ్యాచ్ దాన్ని కూడా దాటేయడం విశేషం.ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 18 పరుగుల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో తమ పట్టును బిగించింది. ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ కేవలం 17 బంతుల్లోనే అర్ధ శతకం బాది.. ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన ఫిఫ్టీ సాధించిన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (36 బంతుల్లో 78) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ఆర్సీబీ ఈ మైదానంలో తమ అత్యధిక స్కోరును నమోదు చేసింది.మ్యాచ్ అనంతరం రజత్ పటిదార్ మాట్లాడుతూ.. ప్రతి మ్యాచ్‌లో తమ జట్టు 200 పైచిలుకు పరుగులు చేయడం కెప్టెన్‌గా తనకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇస్తోందని అన్నాడు. స్పిన్నర్ కృనాల్ పాండ్యా కూడా బ్యాటర్ల ప్రదర్శనను ప్రశంసించాడు. ముఖ్యంగా పవర్ ప్లేలో ఫిల్ సాల్ట్ ఆడిన తీరు.. కెప్టెన్ పటిదార్ ప్రదర్శిస్తున్న నిలకడ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నాడు.

# బుమ్రాకు ఏమైంది..ఆందోళనలో ఫ్యాన్స్..

బూం..బుమ్రా. ఈ పేరు వింటేనే ప్రత్యర్థులకు వణుకు పుడుతుంది. బుమ్రా బౌలింగ్‌కు దిగాడంటే అవతల బ్యాట్స్‌మెన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతుంటాయి. ఆ బంతిని ఎలా ఆడాలో మెదడులో సవాలక్ష ఆలోచనలు గిర్రున తిరుగుతుంటాయి. పొరపాటు జరిగిందా... పెవీలియన్‌కు వెళ్లి కూర్చోవడమే. అలాంటి భయం పుట్టించాడు బుమ్రా. కానీ ప్రస్తుత ఐపీఎల్ సీజన్ చూస్తుంటే బుమ్రా పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా వేసిన తొలి బంతిని ఎదుర్కొన్న 15ఏళ్ల బుడ్డోడు సూర్యవంశీ బంతిని ఏకంగా సిక్స్‌గా బాదాడు. దీంతో మిగతా బ్యాట్స్‌మెన్లలో కూడా బుమ్రా అనే పేరుకున్న భయాన్ని తొలగించాడు. ఇంతకీ బుమ్రాకు ఏమైంది..?ఇంకా వికెట్ల ఖాతా తెరవని బుమ్రాజస్ప్రీత్ బుమ్రా... ఐపీఎల్ 2026లో ఇప్పటి వరకు ఒక్క వికెట్ తీయ లేదు.తన బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌లకు రక్తకన్నీరు అంటే ఏంటో చూపించే బుమ్ర ా...ఒక్క వికెట్ కూడా తీయకపోవడంతో.. ఇప్పుడు అదే రక్తకన్నీరు అంటే ఎలా ఉంట ుందో రుచి చూస్తున్నాడు. వికెట్ తీయడం సంగతి అటుంచితే పరుగులు కూడా భారీగానే ఇస్తున్నాడు.గతేడాది అంటే 2025 ఐపీఎల్‌లో



ముంబై ఇండియన్స్ ఆడిన చివరి మ్యాచ్‌లో ఒక్క వికెట్ తీయని బుమ్రా... ఈ 2026 ఐపీఎల్‌లో 4 మ్యాచ్‌లు ఆడినప్పటికీ ఇంకా వికెట్ల ఖాతా తెరవకపోవడం అభిమానులను కలవరపెడుతోంది.ఎవరికైనా సరే గడ్డుకాలం నడ ుస్తుంది. అలానే ప్రస్తుం బుమ్రా విషయంలో కూడా అదే బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఈ సమయంలోనే ఆ పేసర్‌కు టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు పలువురి సపోర్ట్ లభిస్తోంది.బుమ్రా బ్యాడ్ ఫేజ్‌లో అండగా నిలిచాడు తన మాజీ సహచరుడు టీమిండియా మాజీ స్పిన్నర్ అశ్విన్ రవిచంద్రన్. వికెట్లు తీయడం కన్నా బుమ్రా వేసే యార్కర్లు తద్వారా పరుగులను నిలువరించడమనేది చాలా ముఖ్యం అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. బుమ్రా వికెట్లు తీయకపోవచ్చు కానీ పరుగుల వరదను నియంత్రిస్తున్నాడని అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ముఖ్యంగా ముంబైలోని వాంఖడే లాంటి గ్రౌండ్‌లో పరుగుల వరద భారీ స్థాయిలో ఉన్నప్పుడు అక్కడ బుమ్రా తన టైట్ యార్కర్లతో రన్స్ నియంత్రిస్తున్నాడనే విషయాన్ని అశ్విన్ గుర్తు చేశాడు.

# రోహిత్ శర్మ అవుట్ కనీసం..



ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో విజయాన్ని అందుకుంది. ఆదివారం రాత్రి వాంఖెడే స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో లోకల్ టీమ్ ముంబై ఇండియన్స్ ను 18 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ కు దిగిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లల్లో 4 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, రజత్ పటిదార్ అర్ధసెంచరీలతో చెలరేగారు. చివర్లో టిమ్ డేవిడ్ మెరుపులు మెరిపించాడు.అనంతరం ఛేజింగ్ కు దిగిన ముంబై ఇండియన్స్ పోరాట పటిమ ప్రదర్శించింది గానీ విజయాన్ని అందుకోలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 222 పరుగులు చేయగలిగింది. ముంబై ఇన్నింగ్ లో ఆల్ రౌండర్ షెర్ఫానె రూథర్ ఫర్డ్ ఇన్నింగ్ హైలైట్. తడాఖా చూపించాడు. ఆర్సీబీకి చెమటలు పట్టించాడు. బౌలర్లకు చుక్కలు చూపించాడు. 31 బంతుల్లో 9 భారీ సిక్సర్లు, ఒక బౌండరీతో 71 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు.ఈ మ్యాచ్ లో ఓపెనర్ రోహిత్ శర్మ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగిన విషయం తెలిసిందే. హ్యామ్ స్ట్రింగ్ ఇంజ్యూరీతో అతను బాధపడుతున్నాడు. అతని ఫిట్‌నెస్‌పై ఇప్పుడు ఆందోళనలు వ్యక్తమవుత ున్నాయి. 241 పరుగులను అందుకునే క్రమంలో, రోహిత్ శర్మ, ర్యాన్ రికిల్టన్ ముంబైకి పవర్‌ప్లేలో 62/0తో శుభారంభా న్నిచ్చారు గానీ ఆ తర్వాత ఇబ్బంది పడాల్సొచ్చింది. ఆరో ఓవర్‌లో హ్యామ్‌స్ట్రింగ్ సమస్యతో రోహిత్ శర్మ (13 బంతుల్లో 19 పరుగులు) రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. మళ్లీ క్రీజులోకి రాలేదు.మ్యాచ్ అనంతరం షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ మీడియాతో మాట్లాడతూ రోహిత్ శర్మకు హ్యామ్‌స్ట్రింగ్ సమస్య ఉందని నిర్ధారించాడు. దీనిపై ఎక్కువ సమాచారం ఇవ్వలేనని తేల్చి చెప్పాడు. గాయం తీవ్రత ఇంకా స్పష్టంగా తెలియట్లేదు. దాని తీవ్రతను తెలుసుకోవడానికి రోహిత్‌కు స్కాన్‌లు చేయించుకోవాల్సి ఉంటుంది. మ్యాచ్ సమయంలో ఫిజియోథెరపిస్ట్ మైదానంలోనే అతనికి చికిత్స అందించాడు గానీ అది పెద్దగా ప్రభావం చూపలేదు.రోహిత్ గాయంపై ఇప్పటివరకు ముంబై ఫ్రాంచైజీ నుండి ఎటువంటి అధికారికంగా రాలేదు. అయినప్పటికీ కనీసం ఒకట్రెండు మ్యాచ్ లకు దూరం అయ్యే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. ఇంకో నాలుగు రోజుల్లో ముంబై ఇండియన్స్ తన తదుపరి మ్యాచ్ ఆడబోతోంది. 16వ తేదీన వాంఖెడేలో పంజాబ్ కింగ్స్ తో తలపడాల్సి ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల తీవ్రతను బట్టి చూస్తోంటే ఈలోగా రోహిత్ శర్మ కోలుకోలేకపోవచ్చని చెబుతున్నారు.

# భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 700 పాయింట్లు నష్టం


భారత స్టాక్ మార్కెట్ సోమవారం భారీగా నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ 700 పాయింట్ల నష్టంతో ముగిసింది. ఉదయం ట్రేడింగ్ భారీ నష్టాలతో ప్రారంభం కాగా.. తర్వాత కొద్దిగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 702.68 పాయింట్ల (0.91 శాతం) నష్టంతో 76,847.57 వద్ద ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 75,937.16 పాయి ంట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది.ఒక దశలో 1600 పాయింట్ల నష్టంతో 75,868.32 వద్ద కనిష్టాన్ని చేరుకుంది. తర్వాత కోలుకుని 702 పాయింట్ల నష్టంతో ముగిసింది. ఇక నిఫ్టీ కూడా భారీగా పతనమైంది. 207.95 పాయింట్ల నష్టంతో 23,842.65 వద్ద ముగిసింది. హార్ముజ్ జలసంధి దిగ్బంధం వంటి అంతర్జాతీయ పరిణామాలు, చమురు



ధరల పెరుగుదల వంటివి మార్కెట్‌కు భారీ నష్టాలు కలిగిం చాయి. పీఎస్‌యూ బ్యాంకులు, ఫైనాన్షియల్, బ్యాంకింగ్ స్టాక్స్ వంటివి సెల్లింగ్ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్ వంటి కొన్ని స్టాక్స్ మాత్రమే లాభాల్ని చవిచూశాయి. టీసీఎస్, ఇండిగో, మారుతీ సుజుకీ, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్ సంస్థల స్టాక్స్ నష్టపోయాయి.

# మహిళల టీ20 వరల్డ్‌కప్.. 82 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించిన ఐసీసీ

ఈ ఏడాది జూన్‌లో మహిళల టీ20 వరల్డ్‌కప్‌జరగనున్నది. దీని కోసం ఇవాళ ఐసీసీ ప్రైజ్‌మనీ ప్రకటించింది. వరల్డ్‌కప్‌లో విజేతలకు అందజేసే ప్రైజ్‌మనీని రికార్డు స్థాయిలో పెంచేసింది. రెండు నెలల పాటు ఇంగ్లండ్, వేల్స్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం సుమారు 82 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించింది ఐసీసీ. గత ఎడిషన్‌తో పోలిస్తే సుమారు 10 శాతం ప్రైజ్‌మనీ పెంచారు. ఈసారి ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొననున్నాయి. 2024లో కేవలం 10 జట్లు మాత్రమే పాల్గొన్నాయి. జూన్ 12 నుంచి జూలై 5వ తేదీ



వరకు ఏడు వేదికల్లో టోర్నీ జరగనున్నది. లార్డ్స్ మైదానంలో ఫైనల్ మ్యాచ్ ఆడుతారు. గత వరల్డ్‌కప్‌లో ప్రైజ్‌మనీ 74 కోట్లు కాగా, ఈసారి 82 కోట్లు ఇవ్వనున్నారు. వరల్డ్‌కప్ విజేతలు ఈసారి 21.8 కోట్ల ప్రైజ్‌మనీ గెలుచుకుంటారు. ఇక రన్నరప్‌కు 10 కోట్లు ఇవ్వనున్నారు. సెమీఫైనల్లోకి ఎంటరైన జట్లకు 6.29 కోట్లు ఇవ్వనున్నారు. ఇక గ్రూపు మ్యాచ్ ఆడిన ప్రతి జట్టుకు 29 లక్షలు ఇవ్వనున్నారు. ప్రతి జట్టుకు కనీసం రెండు కోట్లు దక్కే అవకాశాలు ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో పేర్కొన్నది. జూన్ 12వ తేదీన బర్మింగ్‌హామ్‌లో శ్రీలంక, ఇంగ్లండ్ మధ్య ఫస్ట్ మ్యాచ్ జరుగుతుంది. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇండియా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్ , స్కాట్‌ల్యాండ్, దక్షిణాఫ్రికా, టోర్నీలో ఉన్నాయి.

# డగౌట్‌లో సెల్‌ఫోన్.. రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజర్‌కు బీసీసీఐ నోటీసులు

రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజర్ రోమి బిందర్ చిక్కుల్లో పడ్డారు. గత శుక్రవారం ఆర్సీబీతో మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఆయన డగౌట్‌లో సెల్‌ఫోన్‌తో కనిపించారు. ఈ ఘటన పట్ల బీసీసీఐ సీరియస్‌గా ఉంది. రోమి బిందర్‌కు ఇవాళ బీసీసీఐ నోటీసులు జారీ చేసింది. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడినట్లు బిందర్‌పై ఆరోపణలు వస్తున్నాయి. టీమ్ డగౌట్‌లో ప్లేయర్లు ఉండే ప్రదేశంలో మేనేజర్ రోమి బిందర్ సెల్‌ఫోన్ చూస్తున్నట్లు దృశ్యాలు రిలీజ్ అయ్యాయి. పక్కనే కూర్చుకున్న వైభవ్ సూర్యవంశీ .. అతని ఫోన్‌ను తీక్షణంగా చూస్తున్నట్లు ఆ వీడియోలో ఉన్నది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో వివాదం ముదిరింది. దీనిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఐపీఎల్ చైర్మెన్ లలిత్ మోదీ కూడా డిమాండ్ చేశారు.బీసీసీఐకి చెందిన యాంటీ కరప్షన్ అండ్ సెక్యూర్టీ



యూనిట్(ఏసీఎస్‌యూ) రోమి బిందర్‌కు నోటీసులు జారీ చేసింది. దర్యాప్తులో భాగంగా ఈ చర్యకు పాల్పడింది. అయితే 48 గంటల్లో ఆయన తన వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. దేని కోసం రోమి బిందర్ డగౌట్ ఏరియాలో ఫోన్ పట్టుకున్నారో తన వివరణలో చెప్పాల్సి ఉంటుంది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాలని ఏసీఎస్‌యూ విభాగాన్ని ఆదేశించామని, దీనిపై నివేదికను ఇవ్వాలని కోరినట్లు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మెన్ అరుణ్ ధుమాల్ ఓ మీడియాతో తెలిపారు. అయితే ఆరోగ్య కారణాల కోసం బిందర్ ఫోన్ వాడి ఉంటారని భావిసత్‌ఉన్నారు.

గతంలో ఆర్‌ఆర్ టీమ్ మేనేజర్‌కు ఆరోగ్య సమస్యలు ఎదరయ్యాయి. నాగపూర్‌లో ఓసారి ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించారు. మెడికల్ కారణాల చేత ఆయన తన ఫోన్‌కు డగౌట్‌కు తీసుకెళ్లే వీలు ఉంది, కానీ అక్కడ కూర్చుని ఫోన్‌ను వాడరాదు అని నియమావళి ఉన్నట్లు తెలుస్తోంది. రోమి ఇటీవల 10 కిలోల బరువు తగ్గినట్లు కొన్ని రిపోర్టుల ద్వారా తెలిసింది. అయితే రోమి మెడికల్ కండీషన్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ అధికారులు చర్యలు తీసుకుంటారని చెబుతున్నారు.

# మూవీ లవర్స్ గెట్ రెడీ.. ఈ వారం ఓటీటీలో సందడి చేసే సినిమాలివే..

అసలే ఎండాకాలం.. అందులోనా ఏప్రిల్ వచ్చేసింది. ఈ మండుటెండలో మూవీ లవర్స్‌కు బయటకు వెళ్లే అవసరం లేకుండా ఇంట్లోనే వినోదాన్ని అందించేందుకు పలు సినిమాలతోపాటు వెబ్ సిరీస్‌లు రెడీ అవుతున్నాయి. థియేటర్లలో సినిమాలు మిస్సయిన వాళ్ల కోసం ఈ వారం ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. ఓటీటీలో ఈ వారం వినోదాన్నిఅందించేందుకు వస్తున్న సినిమాలపై ఓ లుక్కేస్తే..ఉస్తాద్ భగత్ సింగ్ :పవన్ కల్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో గబ్బర్ సింగ్ తర్వాత వచ్చిన సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. భారీ అంచనాల మధ్య మార్చి 19న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అభిమానులు, మూవీ లవర్స్‌కు నిరాశనే మిగిల్చింది. ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునే రెడీ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఏప్రిల్ 16న ఓటీటీలో ప్రీమియర్ కానుంది.. ఇంతకీ ఏ ప్లాట్‌ఫాం అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రం తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో సందడి చేయనుంది.యూత్ :కెన్ కరుణాస్ డైరెక్షన్‌లో లీడ్ రోల్‌లో నటించిన ఎంటర్‌టైనర్ యూత్. అనిష్మా అనిల్ కుమార్, ప్రియాన్షి యాదవ్, మీనాక్షి దినేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీ పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ఏప్రిల్ 16నుంచి స్ట్రీమింగ్ కానుంది.




మట్కాకింగ్ :నాని నటించిన ఎంసీఏ సినిమాలో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యాడు విజయ్ వర్మ. ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం మట్కా కింగ్. నాగరాజ్ పొపట్రావ్ మంజులే డైరెక్ట్ చేసిన ఈ సిరీస్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో ఏప్రిల్ 17న ప్రీమియర్ కానుంది. ఈ సిరీస్‌లో కృతిక కామ్రా, సాయి తమ్‌హంకర్, గుల్షన్ గ్రోవర్ కీలక పాత్రల్లో నటించారు.చిట్టి తల్లి :కే రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో శరణ్య తేజు డైరెక్ట్ చేసిన తెలుగు షార్ట్ ఫిల్మ్ చిట్టి తల్లి. రాజీవ్ కనకాల, మోనిక, అనిరుధ్ నటించిన షార్ట్ ఫిల్మ్ ఈటీవీ విన్‌లో ఏప్రిల్ 12 నుంచి ప్రీమియర్ కానుంది.మా ఇంటి కథ :రోహిత్ సత్యన్, అనూష నూతుల, ఉదయ్ కిరణ్, రిషి కార్తికేయ కీలక పాత్రలో నటించిన తెలుగు సిరీస్ మా ఇంటి కథ. ఉదయ్ కిరణ్, రిషి కార్తికేయ ఇతర కీ రోల్స్ పోషించారు. శ్రవణ్ దాములూరి డైరెక్ట్ చేసిన ఈ సిరీస్ ఏప్రిల్ 17న ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది.బాలీవుడ్ యాక్టర్ రాజ్ కుమార్ రావు, సన్యా మల్హోత్రా నటించిన హిందీ డార్క్ కామెడీ థ్రిల్లర్ వివేక్ దాస్ చౌదరి డైరెక్ట్ చేసిన ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో ఏప్రిల్ 15 నుంచి ప్రీమియర్ కానుంది. తెలుగులో కూడా అందుబాటులో ఉండనుంది.పోచమ్మ :రమేశ్ చంద్ర డైరెక్ట్ చేసిన మిస్టికల్ థ్రిల్లర్ సిరీస్ పోచమ్మ. అంబటి అర్జున్, స్నేహల్ కామత్, శ్రీ పూజ నటించిన ఈ సిరీస్ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫాం ఆహాలో ఏప్రిల్ 17న ప్రీమియర్ కానుంది. తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.దో దివానే సెహర్ మే..సిద్ధాంత్ చతుర్వేది, మృణాళ్ ఠాకూర్ కాంబోలో తెరకెక్కి చిత్రం ఐశీ ఐవవఝుఅవ ౹ావష్ట్రవతీ వీవఅఅ. థియేటర్లలో నిరాశ పరిచిన ఈ చిత్రం ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకోనుంది. ఏప్రిల్ 17న నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది.

## ఎస్క్వైర్ ఇండియా కవర్ పేజ్‌పై రామ్ చరణ్ మెరుపులు.. గ్లోబల్ స్థాయిలో అరుదైన గుర్తింపు



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరోసారి అంతర్జాతీయ వేదికపై తన ముద్ర వేసుకున్నారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఎస్క్వైర్ ఇండియా ఏప్రిల్ ఎడిషన్ కవర్ పేజీపై ఆయన దర్శనమిచ్చారు. దుబాయ్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన ఈ ఫోటోషూట్‌లో రామ్ చరణ్ స్టైలిష్ లుక్ అభిమానులను ఆకటుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న చరణ్... ఈ కవర్ ఫీచర్‌తో మరో మైలురాయిని అందుకున్నారు. గతంలో జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇదే మ్యాగజైన్ కవర్‌పై కనిపించగా, ఇప్పుడు ఆ ఘనత సాధించిన రెండో తెలుగు హీరోగా రామ్ చరణ్ నిలిచారు. దీంతో మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఫోటోషూట్‌లో చరణ్ స్టైలింగ్, ప్రెజెన్స్ అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండటంతో, ఆయన గ్లోబల్ అప్పీల్ మరింత బలపడిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభిమానులు ఆయన పూర్తి ఇంటర్వ్యూకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయ్యింది. ఒక పాట మినహా మిగిలిన భాగాలన్నీ కంప్లీట్ కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో భారీ వ్యూస్ సాధించి మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. బుచ్చిబాబు స్టైల్ ఎమోషన్స్, చరణ్ మేకోవర్ కలిసి ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి

## ఏంటీ రజినీకాంత్ డైరెక్టర్ మళ్లీ మారాడా..
### తలైవా 173 కొత్త డైరెక్టర్ ఎవరో తెలుసా..



తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ అభిమానులకు వినోదాన్ని అందించడమే ధ్యేయంగా వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. రజినీకాంత్ నటిస్తోన్న సినిమాల్లో మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ 173. ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లడం మాట అటుంచితే డైరెక్టర్ విషయంలో మాత్రం ఎప్పుడూ ఏదో రకంగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఇప్పటికే ఈ చిత్రం దర్శకత్వ బాధ్యతల నుంచి డైరెక్టర్ సుందర్ సీ తప్పుకున్నాడని తెలిసిందే. ఆ తర్వాత ఈ ప్రాజెక్ట్ డాన్, తేరి, మెర్సల్ సినిమాలను తెరకెక్కించిన డైరెక్టర్ సిబి చక్రవర్తి చేతుల్లోకి వెళ్లింది. ఈ విషయాన్ని అధికారికంగా కూడా ప్రకటించేశారు మేకర్స్.అయితే ఇప్పుడు ఈ మూవీకి మరోసారి డైరెక్టర్ మారాడన్న వార్త నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. కోలీవుడ్ డైరెక్టర్ అశ్వత్ మారిముత్తుతో మేకర్స్ చర్చలు జరుపుతున్నారని ఓ వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఏం లేకున్నా మూవీ లవర్స్‌తోపాటు అభిమానుల్లో సినిమాపై క్యూరియాసిటీ పెరిగిపోతుంది. మరి రాబోయే రోజుల్లో తలైవా టీం ఏదైనా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కానీ చేస్తుందా.. అనేది చూడాలి.రజినీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్ చేస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2 షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు వార్తలు రాగా.. ఇండిపెండెన్స్ డే వీకెండ్ టైంలో జైలర్ 2 విడుదలకు ప్లాన్ చేస్తున్నారని ఇటీవలే ఓ న్యూస్ తెరపైకి వచ్చింది.

జైలర్ 2లో బాలీవుడ్ భామ విద్యాబలన్‌తోపాటు కోలీవుడ్ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారు. కాగా సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్నదానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## హాట్ సమ్మర్‌లో కూల్ ఎంటర్టైన్‌మెంట్.. ఏప్రిల్ మూడో వారం చిన్న సినిమాల సందడి



ఈ వేసవి వేడిలో ప్రేక్షకులకు కూల్ ఎంటర్టైన్‌మెంట్ అందించేందుకు టాలీవుడ్‌లో చిన్న సినిమాలు సిద్ధమవుతున్నాయి. విలేజ్ కామెడీ ఎంటర్టైనర్స్ నుంచి ప్రేమ కథల వరకు విభిన్న జానర్లతో థియేటర్లలో సందడి చేసేందుకు కొన్ని ఆసక్తికర చిత్రాలు ఏప్రిల్ మూడో వారంలో విడుదలకు రెడీ అయ్యాయి.'తిమ్మరాజుపల్లి ౨ఎ'తో న్యూ టాలెంట్ ఎంట్రీ:యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మాతగా పరిచయం అవుతున్న తొలి చిత్రం తిమ్మరాజుపల్లి ౨ఎ. 90ల నాటి నేపథ్యంలో రూపొందిన ఈ విలేజ్ కామెడీ ఎంటర్టైనర్ అప్పటి జీవనశైలిని, గ్రామీణ వాతావరణాన్ని గుర్తు చేసేలా ఉండబోతోంది. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దాదాపు కొత్త నటీనటులతో ఈ సినిమాను తెరకెక్కించారు. సాయితేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతుండగా, దర్శకుడు వి. మునిరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.'పాపం ప్రతాప్'తో విలేజ్ లవ్ స్టోరీ:విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో తిరువీర్ నటిస్తున్న తాజా చిత్రం పాపం ప్రతాప్. ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట జీవితంలో కేవలం నాలుగు రోజుల్లోనే ఎదురయ్యే సమస్యల చుట్టూ కథ తిరుగుతుందని సమాచారం. దర్శకుడు ఎస్పీ దుర్గా నరేశ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అజయ్ ఘోష్, రఘుబాబు, ప్రసాద్ బెహర వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా కూడా ఏప్రిల్ 17న విడుదల కానుంది.బ్యాడ్ బాయ్ కార్తీక్..యువ హీరో నాగశౌర్య నటించిన 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రం ఈ వారం ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు రామ్ దేశినా తెరకెక్కించిన ఈ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో హీరోయిన్‌గా విధి నటించింది. దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా చివరికి విడుదలకు సిద్ధమైంది. ఏప్రిల్ 17న థియేటర్లలో రిలీజ్ కానుండగా, యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అంశాలతో రూపొందిన ఈ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇదే రోజున 'తెరచాప' అనే మరో చిన్న సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది.పల్లి చట్టంబిఇక మలయాళ స్టార్ టొవినో థామస్ హీరోగా, కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించిన 'పల్లి చట్టంబి' కూడా విడుదలకు సిద్ధమైంది. దర్శకుడు డిజో జోస్ ఆంటోనీ తెరకెక్కించిన ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామాను తొలుత ఏప్రిల్ 9న రిలీజ్ చేయాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో వాయిదా వేశారు. ఇప్పుడు ఈ చిత్రాన్ని ఏప్రిల్ 15న మలయాళంతో పాటు తెలుగులోనూ విడుదల చేస్తున్నారు. 1950–60 దశకంలోని చారిత్రక నేపథ్యంలో రూపొందిన 'పల్లి చట్టంబి' ట్రైలర్, ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. యాక్షన్, ఎమోషన్ మేళవింపుతో ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయివిభిన్న జానర్లతో ప్రేక్షకుల ముందుకు:ఈ రెండు చిత్రాలు కూడా పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో రూపొందడం విశేషం. ఒకటి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా, మరొకటి లవ్ డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. చిన్న సినిమాలే అయినప్పటికీ కంటెంట్ పరంగా బలంగా ఉంటే బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు సాధించగలవని గత అనుభవాలు చెబుతున్నాయి.

## కాశీ అనుభవాలపై నటుడు ఆర్య సంచలన వ్యాఖ్యలు..
### సాధువుల వేషంలో క్రిమినల్స్ ఉన్నారంటూ కామెంట్



తమిళ్‌తో పాటు తెలుగులోనూ హీరోగా, విలన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఆర్య తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. త్వరలో విడుదల కానున్న తన కొత్త చిత్రం 'మిస్టర్ ఎక్స్' ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా ప్రారంభమ య్యాయి. తన కెరీర్ ప్రారంభంలో చేసిన నేనే దేవుణ్ని సినిమా షూటింగ్ సందర్భంగా ఎదురైన అనుభవాలను ఆర్య గుర్తు చేసుకున్నారు. ఈ సినిమా కోసం వారణాసి (కాశీ)లో కొంతకాలం షూటింగ్ జరిపామని, అక్కడ నిజమైన సాధువులతో పాటు నకిలీ వ్యక్తులు కూడా ఉన్నారని తెలిపారు.

ఆర్య మాట్లాడుతూ.. కాశీలో ఉన్న సాధువుల్లో చాలా మంది నిజాయితీ గలవాళ్లే. కానీ కొంతమంది మాత్రం సాధువుల వేషంలో క్రిమినల్స్‌గా ఉంటారు. వాళ్లకు ఎలాంటి గుర్తింపు పత్రాలు ఉండవు. పేరు అడిగినా 'స్వామి' అని మాత్రమే చెబుతారు. కొంతకాలం అక్కడ దాక్కొని తర్వాత వెళ్లిపోతారు" అని చెప్పారు అంతేకాకుండా కుంభమేళా సందర్భంగా కూడా ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశముందని ఆర్య వెల్లడించారు. "మేము కుంభమేళా షూటింగ్‌కు వెళ్లినప్పుడు పోలీసులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది సాధువుల వేషంలో ఆయుధాలు కూడా కలిగి ఉంటారని చెప్పారు అని ఆయన పేర్కొన్నారు.

ఆర్య చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొంతమంది ఆయన మాటలకు మద్దతు తెలుపుతూ, వాస్తవ పరిస్థితులను వెల్లడించారని అంటుండగా... మరికొందరు మాత్రం ఇలాంటి వ్యాఖ్యలు మతపరమైన భావో ద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శిస్తున్నారు.ఏదేమైనా, ఒక ప్రముఖ నటుడు ఇలాంటి విషయాలపై బహిరంగంగా మాట్లాడడం చర్చనీయాంశంగా మారింది. ఇది నిజంగా పరిస్థితులని ఉద్దేశించి చెప్పడమా ? లేక అతిశయోక్తి వ్యాఖ్యలా? అనే దానిపై ప్రస్తుతం నెటిజన్ల మధ్య తీవ్ర చర్చ కొనసాగుతోంది.

## సలహా అవసరం లేదు.. విజయ్ పొలిటికల్ స్టెప్‌పై పవన్ కల్యాణ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



ప్రముఖ కోలీవుడ్ యాక్టర్ దళపతి విజయ్ టీవీకే పార్టీని స్థాపించి త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాడని తెలిసిందే. అయితే యాక్టింగ్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిస్థాయి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం, అసెంబ్లీ ఎన్నికల పోటీ చేయడంపై విజయ్‌కు ఏమైనా సలహానిస్తారా అని మీడియాతో చిట్‌చాట్‌లో అడిగిన ప్రశ్నకు తనదైన స్టైల్‌లో సమాధానమిచ్చారు నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.ఎవరికైనా సలహా ఇవ్వడాన్ని తాను అంతగా విశ్వసించనని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతీ వ్యక్తి తన సొంత నిర్ణయంతో సొంత మార్గాన్ని తానే ఏర్పరచుకుంటాడని స్పష్టం చేశారు. అంతేకాదు విజయ్‌కున్న స్టార్‌డమ్, రాజకీయారంగేట్రంపై పాజిటివ్‌గా స్పందించాడు. విజయ్‌కు సలహా అవసరం లేదన్నారు పవన్ కల్యాణ్. ప్రభావవంతమైన వ్యక్తులు తాము పోషించే పాత్రతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రావడం ఎల్లప్పుడూ ప్రశంసనీయదగ్గ విషయమని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.తాజా వ్యాఖ్యలు పవన్ కల్యాణ్ ఎలాంటి సలహాలు ఇవ్వకుండా చాలా బ్యాలెన్సింగ్‌గా కామెంట్స్ చేస్తూ ప్రోత్సహాన్ని అందించడమే కాకుండా ప్రజా సేవలో ఉన్న ఇద్దరు టాప్ స్టార్ల మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని ప్రతిబింబిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.


## గోపీచంద్ 'భరతవర్ష' గ్లింప్స్ విడుదల.. యోధుడిగా అదిరిపోయే లుక్, దేశభక్తి కథపై అంచనాలు పీక్స్



యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి.'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సూచిస్తుంది.

## సారా అర్జున్ ఇషాన్ ఖట్టర్ కెమిస్ట్రీకి నెటిజన్లు ఫిదా.. 'ఏ పర్ఫెక్ట్ మ్యాచ్'తో ఇంటర్నెట్ సెన్సేషన్‌గా హాట్ జోడీ

ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఒకే జంట గురించి చర్చించుకుంటోంది. అదే సారా అర్జున్ -- ఇషాన్ ఖట్టర్. వీరిద్దరూ కలిసి నటించిన మైక్రో సిరీస్ 'ఏ పర్ఫెక్ట్ మ్యాచ్' ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది. కేవలం కొన్ని ఎపిసోడ్లతోనే ఈ జంట ఇంటర్నెట్‌లో మోస్ట్ ఫేవరెట్ జోడీగా మారిపోవడం విశేషం. ప్రముఖ దర్శకురాలు జోయా అక్తర్ సహకారంతో రూపొందిన ఈ సిరీస్‌లో ప్రేమకథను ఒక కొత్త కోణంలో చూపించారు. నిత్యజీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సంఘటనలను సెర్చ్



ఇంజిన్ కాన్సెప్ట్‌తో మేళవిస్తూ కథను నడిపించడం ఈ సిరీస్ ప్రత్యేకత. ఇప్పటివరకు విడుదలైన ఎపిసోడ్లు మంచి స్పందనను రాబట్టగా... ప్రతి ఎపిసోడ్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది.ముఖ్యంగా సారా -- ఇషాన్ మధ్య ఉన్న నేచురల్ కెమిస్ట్రీ ఈ సిరీస్‌కు ప్రధాన బలం. సాధారణంగా కనిపించే మాస్ లేదా క్లిష్టమైన పాత్రల కంటే వీరి మధ్య ఉన్న ఫ్రెష్ వైబ్ ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తోంది. వారి సంభాషణలు, భావోద్వేగాలు చాలా సహజంగా ఉండటంతో యూత్‌లో ఈ జంటకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక నెటిజన్లు అయితే ఈ జంటను పెద్ద తెరపై కూడా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ఇద్దరూ కలిసి ఫుల్ లెంగ్త్ సినిమా చేస్తే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ ఖాయం అంటూ కామెంట్లు చేస్తున్నారు. రొటీన్ జంటలతో పోలిస్తే వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం కొత్త తరహాలో ఉండటం కూడా ఈ క్రేజ్‌కు కారణంగా మారింది.ఇటీవల సారా అర్జున్ నటించిన 'ధురంధర్', ఇషాన్ ఖట్టర్ నటించిన 'హోమ్‌బౌండ్' సినిమాలు కూడా మంచి ప్రశంసలు అందుకోవడంతో ఈ ఇద్దరూ నవతరం నటులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఒకే ప్రాజెక్ట్‌లో కనిపించడం సినీ ప్రియులకు మరింత ఆనందాన్ని కలిగిస్తోంది. ప్రస్తుతం 'ఏ పర్ఫెక్ట్ మ్యాచ్' ద్వారానే అలరిస్తున్న ఈ జంటను త్వరలోనే అభిమానులు ఆశిస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567